నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నిజామాబాద్-కామారెడ్డి
శనివారం | మార్చి 01, 2025 | www.navatelangana.com

జాతీయ పసుపు బోర్డు కార్యదర్శిగా ఎన్.భవానిశ్రీ



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

జాతీయ పసుపు బోర్డు కార్యదర్శిగా ఐఏఎస్ ఆఫీసర్ ఎన్. భవానిశ్రీని నియమిస్తూ కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టర్ అరుణ్‌కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఐఏఎస్ 2017వ బ్యాచ్ నాగాలాండ్‌కు చెందిన ఎన్.భవానిశ్రీ.. ప్రత్యేక ఆర్థిక మండలి(సెజ్)లో డిప్యూటీ డెవలప్‌మెంట్ కమిషన్ కింద పని చేస్తున్నారు. సుగంధ ద్రవ్యాల బోర్డు డైరెక్టర్ (పరిశోధన) డాక్టర్ ఎ.బి. రెమాశ్రీ, సుగంధ ద్రవ్యాల బోర్డు, జాతీయ పసుపు బోర్డు మధ్య కార్యకలాపాలను సమన్వయం చేయనున్నారు.

గురుకులంలో కలెక్టర్ బస



నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని సిద్ధ రామేశ్వర నగర్ గ్రామ సమీపంలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బస చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసి భోజన సదుపా యాలు, పాఠశాల సమస్యలు ఉపాధ్యాయులను అడిగి తెలుసు కున్నారు. పాఠశాల ఆవరణలో బాత్ రూం, తరగతి గదులు, పాఠశాల ఆవరణను పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు ఏ విధంగా ఉపాధ్యాయులు బోధిస్తున్నారు పరిశీలించారు. అనంతరం ఇంటర్మీడియట్, పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో డీఎల్పీఓ శ్రీనివాస్, ఎమ్మార్వో శివప్రసాద్, మండల ప్రత్యేక అధికారి రజిత, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, ఎస్సై ఆంజనేయులు, మండల విద్యాధికారి రాజా గంగారెడ్డి, పశు వైద్యాధికారి దేవేందర్, పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ రఘు, జీపీ కార్యదర్శి అఖిల పాల్గొన్నారు.

అమ్మలేం.. కొనలేం





- కామారెడ్డి మాస్టర్‌ప్లాన్‌పై ఎటూ తేల్చని ప్రభుత్వం
- రద్దు చేసినట్టు మౌఖికంగా చెప్పినా.. అధికారికంగా అందని ఉత్తర్వులు
- దీంతో ఇండస్ట్రియల్ జోన్, గ్రీన్ పరిధిలోని రైతుల్లో ఆందోళన
- వీటి పరిధిలో 1195 ఎకరాల భూమి
- పెండ్లికి, ఇతర ఖర్చులకు భూములు అమ్ముకోలేకపోతున్నట్టు రైతుల ఆవేదన
- ఎన్నికల సమయంలో హడావుడి చేసి.. పత్తాలేని నాయకులు



ఆందోళన చేస్తున్న రైతులు (ఫైల్)

టేక్రియాల్‌కు చెందిన రమేశ్ అనే రైతు.. తనకున్న భూమిలో కొంతమేర విక్రయించి పెండ్లీడుకొచ్చిన వారి కూతురుకు పెండ్లి చేద్దామని భావించాడు. ఇద్దరు ముగ్గురు ఏజెంట్‌లను సంప్రదించాడు. కానీ తీరా ఆ భూములు మాస్టర్‌ప్లాన్‌లోని ఇండస్ట్రియల్, గ్రీన్ జోన్ పరిధిలో ఉండటంతో అటు వైపు ఎవరూ తొంగిచూడటం లేదు. ఇప్పట్లో వాటిని విక్రయించడం కష్టమని ఏజెంట్‌లు చెప్తున్నారు. కామారెడ్డి మాస్టర్‌ప్లాన్‌ను, ఇండస్ట్రియల్ జోన్, గ్రీన్ జోన్‌లను ఒక వైపు ప్రభుత్వం రద్దు చేసినట్టు ప్రకటించినప్పటికీ వీటికి సంబంధించి ఎలాంటి ఉత్తర్వులు రాకపోవడంతో రైతులకు మాత్రం ఇబ్బందులు తప్పడం లేదు. ఎన్నికల సమయంలో హడావుడి చేసిన నాయకులు.. ఆ తర్వాత మాస్టర్‌ప్లాన్ ఊసెత్తడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

-నవతెలంగాణ, కామారెడ్డి



ఫైల్

గత ప్రభుత్వ హయాంలో కామారెడ్డి మాస్టర్ ప్లాన్‌లో ఇండస్ట్రియల్ జోన్, గ్రీన్ జోన్‌ను ప్రకటిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. దీంతో కామారెడ్డి పరిధిలోని అడ్లూరు ఎల్లారెడ్డి, అడ్లూర్, ఎల్చి పూర్, టేక్రియాల్, పాత రాజంపేట, రామేశ్వర్ పల్లి, లింగాపూర్, దేవునిపల్లి తదితర 8 గ్రామాలకు చెందిన రైతుల 1195 ఎకరాల భూమి ఈ ఇండస్ట్రియల్ జోన్, గ్రీన్ జోన్ పరిధిలోకి వెళ్లాయి. దీంతో ఇన్ని రోజులు కాయాకష్టం చేసుకుంటూ కాపాడుకుంటూ వచ్చిన భూములను అప్పనంగా ప్రభుత్వం లాగేసుకుంటుందని రైతులు పెద్దఎత్తున ఉద్యమించారు. 2022లో మాస్టర్‌ప్లాన్‌కు వ్యతిరేకంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో సుమారు 43 రోజుల పాటు ఆందోళనలు కొనసాగాయి.

కామారెడ్డి మున్సిపాలిటీ విలీన గ్రామాలతో పాటు ఆయా శివారు ప్రాంతాల్లోని భూములు మాస్టరు ప్లాన్ లో భాగంగా గ్రీన్ జోన్, ఇండస్ట్రియల్ జోన్ ల కిందకు వస్తాయని వెలుగులోకి వచ్చింది. సాక్ష్యాత్తు ఎవరి భూములు ఎంత పరిధిలో నుంచి ఈ జోన్‌లలోకి వెళ్తాయో స్పష్టంగా కామారెడ్డి పట్టణంలో ఫ్లెక్సీల రూపంలో ప్రదర్శన చేపట్టారు. అయితే పట్టణ అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్ పేరిట తమ భూములను లాక్కోవాలని ప్రభుత్వం చూస్తోందని రైతులు తీవ్ర నిరసనకు ధర్నాలు, రాస్తారోకోలతో పాటు అప్పటి ప్రభుత్వా నికి సైతం తమ ఆవేదనను రైతులు వివరించారు.

కాగా పెద్ద ఎత్తున రైతు కుటుంబాల ఆధ్వర్యంలో కామారెడ్డి మున్సిపాలిటీ ఎదుట రైతు నిరసన దీక్ష లాంటి కార్యక్రమాలతో నిరసనలు తెలిపారు. అడ్లూర్ ఎల్లారెడ్డి కి చెందిన రాములు అనే రైతు సైతం మాస్టర్ ప్లాన్‌లో తన భూమి కోల్పోతున్నానని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ సమయంలో సదరు బాధిత కుటుంబాన్ని పరామర్శించడానికి ఆనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న బండి సంజయ్ స్వయంగా అడ్లూర్ ఎల్లారెడ్డికి వచ్చి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మాస్టర్ ప్లాన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

నాటు రైతుల వెంట.. ప్రస్తుతం మౌనం

మాస్టర్ ప్లాన్ రద్దు కోసం నాడు బీజేపీ నుంచి కాటిపల్లి వెంకటరమణారెడ్డి, కాంగ్రెస్ నుంచి షబ్బీర్‌అలీ రైతులతో కలిసి పెద్దఎత్తున ఉద్యమాలు చేపట్టారు. అయితే ప్రస్తుతం కామారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఈ విషయంపై ఏమాత్రం స్పందించడం లేదదని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న షబ్బీర్‌అలీ సైతం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. నాడు ముందుండి ఉద్యమాన్ని లేవనెత్తినట్లు రైతుల పక్షాన ఉన్న వారు ఇప్పుడు ఇటువైపు కన్నెత్తి చూడడం లేదని వాపోతున్నారు. అధికారం కోసం ఆనాడు మాస్టర్‌ప్లాన్‌ను ఉపయోగించుకొని నేడు ఎటూ స్పందించడం లేదని రైతులు వాపోతున్నారు. ఆనాడు రైతుల కోసం వివిధ పిలుపు కార్యక్రమాలు ఇచ్చి.. నేడు రైతులను కలిసే పరిస్థితి లేదని రైతులు మండిపడుతున్నారు.

భూములు కోల్పోతున్న వారిలో చిన్న, సన్నకారు రైతులే

ప్రభుత్వం ప్రకటించిన గ్రీన్ జోన్, ఇండస్ట్రియల్ జోన్లలో భూములు కోల్పోతున్నవారు చిన్న, సన్నకారు రైతులు మాత్రమే. అదే పెద్ద వ్యాపారస్తులు, రాజకీయ నాయకుల భూములు ఉండి ఉంటే ఇక్కడ గ్రీన్ జోన్, ఇండస్ట్రీలో జోన్ వచ్చేదే కాదనీ ఇక్కడి రైతులు పేర్కొంటున్నారు. తమతో ఎలాంటి చర్చలు పెట్టకుండానే తమనేదో ఉద్ధరిస్తామన్నట్లు రాజకీయ నాయకులు తమ భూములను లాక్కోవడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

జోన్‌లు ఎత్తేస్తేనే ఉపయోగం

కాగా మాస్టర్‌ప్లాన్‌ను రద్దు చేసినట్టు ప్రభుత్వం ప్రకటించినా.. ఉత్తర్వులు వెలువడకపోవడంతో ప్రస్తుతం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. జోన్‌లను ఎత్తివేయకపోవడంతో రైతులు తమ అవసరాలకు భూములను అమ్ముకోలేకపోతున్నారు. కోట్లాది రూపాయలు విలువ చేసే భూములకు డిమాండ్ లేకుండా పోయిందని వాపోతున్నారు. స్థానిక ఎమ్మెల్యేతో పాటు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ స్పందించి మాస్టర్‌ప్లాన్ జోన్‌ను ఎత్తివేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని రైతులు కోరుతున్నారు.

మా గోడు వినేవారు లేరు

రైతు తిరుపతి రాజేశ్వర్. అడ్లూర్‌ఎల్లారెడ్డి



రైతే రాజు అని చెప్తున్న రాజకీయ నాయకులు తామ విలువైన భూములను కోల్పోతున్నామని, తమకు ఆధారమైన భూములని తెలిసినా రాజకీయ నాయకులు ఎవరు కూడా తమ వైపు మాట్లాడడం లేదు. గత ఎమ్మెల్యే ఎలక్షన్లకు ముందు ప్రతి రాజకీయ నాయకుడు తమ వద్దకు వచ్చి మేము మీతో ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని చెప్పి, సమయంలో మేము చేసిన ధర్నాలో రాస్తారోకోల్ల పాల్గొన్నారు. ఎన్నికలు అయిపోయాక మా వైపు చూడటం లేదు సరికదా.. తమ గోడు వినేవారు లేకుండా పోయారు. ఇప్పటికైనా రాజకీయ నాయకులు ఆలోచించుకొని తమ భూములు పోకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో జీవో కాపీలను విడుదల చేయించాలి.

మాస్టర్ ప్లాన్ జీవో రద్దు చెయ్యాలి

మోసర్ల శ్రీకాంత్ రెడ్డి, రైతు



అడ్లూర్ ఎల్లారెడ్డి మాస్టర్ ప్లాన్ జీవో తక్షణమే రద్దు చెయ్యాలి. మాస్టర్ ప్లాన్ లోని ఇండస్ట్రియల్, గ్రీన్ జోన్లలో మార్పులు చేర్పులు చేయాలి. మున్సిపాల్టీదే ఫైనల్ తీర్మానం అయితే ఎన్నికల ముందు ఎమ్మెల్యేలు రద్దు చేస్తామని హామీ ఎందుకు ఇచ్చినట్లు. ఇప్పటికైనా రాజకీయ నాయకులు కల్పించుకొని మా పేద రైతులకు న్యాయం చేయాలి. నేను ఆమరణ నిరాహార దీక్ష చేపడితే మూడవ రోజు రైతులు విరమింపజేశారు. రైతులంతా కలిసి కార్యాచరణ రూపొందించుకొని పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతాం.

రైతులను మోసం చేయాలని చూస్తే ఊరుకోం

తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మోతి రామ్‌నాయక్



కామారెడ్డి పట్టణం చుట్టుముట్టు చిన్న సన్నకారు రైతులు ఉన్నారు. ప్రభుత్వం వారి భూములను లాక్కొని మాస్టర్ ప్లాన్ పేరుతో రోడ్డు వేయడం, వారి భూములు అభివృద్ధి పనులు చేస్తామని చెప్పడం మంచి పద్ధతి కాదు. ఒకవేళ అటువంటి కార్యక్రమాలకు ప్రభుత్వం పూనుకుంటే జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసి రైతులకు మద్దతుగా నిలబడతాం. రైతుల ఆందోళనతో మాస్టర్ ప్లాన్ రద్దు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఉత్తర్వులు ఇవ్వలేదు. రద్దు చేస్తున్నట్టు ఉత్తర్వులు ఇచ్చి ఇండిస్ట్రియర్, గ్రీన్ జోన్ ఎత్తివేయాలి. లేకుంటే రైతులతో కలిసి పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతాం.

అయిన వారికి అందలం

- ఇంటర్ పరీక్షల్లో ఇన్విజిలెటర్‌లు, అధికారుల కేటాయింపులో అవినీతి రాజకీయం..?
- సీనియర్‌లను కాదని అనుభవం లేని వారికి విధులు
- చూచిరాతలకు పలు కాలేజీల ప్లాన్..?



నవతెలంగాణ-నిజామాబాద్ డెస్క్

మార్చి 5వ తేదీ నుంచి ఇంటర్‌మీడియట్ వార్షిక పరీక్షలు జరగను న్నాయి. ఇందుకోసం ఏర్పాట్లు కొనసాగు తున్నాయి. అయితే ఇన్విజిలెటర్‌ల కేటాయిం పుల్లో అవినీతి చోటుచే సుకున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతు న్నాయి. పలు సెంటర్‌లకు సీనియర్‌లను కాదని తమకు సహకరించే వారిని ఇన్విజిలెటర్‌లుగా ఏర్పాటు చేసుకున్నట్టు భోగట్ట. ఇందుకోసం తాయిలాలు సైతం అందినట్టు ఆరోపణలు వ్యక్తమవు తున్నాయి.

నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 56 సెంటర్‌లలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నాయి. పరీక్షల నిర్వహణలో భాగంగా డిపార్ట్‌మెంటల్, చీఫ్ సూపరింటెండెంట్ అధికారులను, పలువురు ఇన్విజిలెటర్‌లను నియమించే విధానంలో అవినీతి చోటుచేసుకున్నట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో సుమారు 160 మందికిపైగా రెగ్యులర్ లెక్చరర్‌లు పని చేస్తున్నారు. పరీక్షల విధుల కేటాయింపుల్లో సీనియారిటీ ఆధారంగా కొన్ని సంవత్సరాలుగా అనుభవం ఉన్న వారిని కాదని.. కొన్ని సెంటర్‌లకు తమను అనుకూలంగా ఉన్న వారిని నియమించుకునేందుకు పలువురు లెక్చరర్‌లు కసరత్తు చేసినట్టు సమాచారం. దీంతో పరీక్షల్లో సాఫీగా చూచిరాతలు, మాస్ కాపీయింగ్ నెరిపేందుకు పెద్దఎత్తున ప్లాన్ చేసినట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఇంటర్మీడియట్ అధికారులు స్పందించి ఇలాంటి వాటిని పసిగట్టి కట్టడి చేయాలని పలువురు లెక్చరర్‌లు కోరుతున్నారు.

ఆయుధాలను, అజ్ఞాతాన్ని వీడండి

- లొంగిపోతే పునరావాసం కల్పిస్తాం
- కామారెడ్డి ఎస్పీ సింధుశర్మ
- ఇద్దరు మావోయిస్టులు లొంగిపోయినట్టు వెల్లడి

నవతెలంగాణ-కామారెడ్డి



మాట్లాడుతున్న ఎస్పీ సింధుశర్మ.. లొంగిపోయిన ఇద్దరు మావోయిస్టులు

ఆయుధాలను, అజ్ఞాతాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలవలని, లొంగిపోయిన వారికి పునరావాసం కల్పిస్తామని ఎస్పీ సింధుశర్మ సూచించారు. నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు సభ్యులు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయినట్టు తెలిపారు. శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. రాష్ట్రంలోని భద్రాది కొత్తగూడెం జిల్లా, చెర్ల గ్రామానికి చెందిన గుర్రాల విజయ్ కుమార్ అలియాస్ ఆకాష్ (36), (యూజీ కెడర్, టెక్నికల్ టీం మెంబర్). ఇతను 2022 సంవత్సరంలో హిడ్మా నాయకత్వంలోని మావోయిస్టు పీఎల్‌జీ ఏ1 మొదటి బెటాలియన్‌లో పార్టీ మెంబర్‌గా చేరినట్టు తెలిపారు. రెండవ మావోయిస్టు అయిన చత్తీస్‌గడ్ రాష్ట్రానికి చెందిన బీజాపూర్ జిల్లా, ఉసురు పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద ఎట్లపల్లి గ్రామానికి చెందిన సోడి బాల కృష్ణ (23). ఇతను 2018 సంవత్సరంలో చర్ల ఏరియా కమిటీ మలేషియా మెంబర్‌గా అరుణ్ డివిసి ఆధ్వర్యంలో చేరినట్టు తెలిపారు. వీరు ఇరువురు వివిధ హోదాల్లో పని చేశారని, సుమారు 8 సార్లు ఎదురుకాల్పుల్లో పాల్గొన్నట్టు తెలిపారు. కాగా వీరి అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో కలిసేందుకు లొంగిపోయినట్టు తెలిపారు.

కాగా కామారెడ్డి జిల్లా నుంచి ఐదుగురు మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారని కామారెడ్డి జిల్లా పోలీసు శాఖ తరపున, అజ్ఞాతములో ఉన్న మావోయిస్ట్ లను జన జీవన స్రవంతి లోకి రావాలిసినదిగా కోరుతున్నట్టు తెలిపారు. ఊర్లకు తిరిగి వచ్చినట్లయితే, తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన, అజ్ఞాత మావోయిస్ట్ ల ఇచ్చే పునరావాస పథకాలు, ఇతర సహాయ సహకారాలు ఇవ్వనున్నట్టు తెలిపారు.

ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

- రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలి
- ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-మాక్లూర్



ఆస్పత్రిలో వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

ఆసుపత్రి ఆవరణ, పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అధికారులకు కలెక్టర్ రాజీవ్‌గాంధీ సూచించారు. కనీసం రెండు రోజులకు ఒకసారి అయినా ఆసుపత్రి పరిసరాలు శుభ్రం చేసేలా సిబ్బందిని కేటాయిం చాలని స్థానిక ఎంపీఓను ఆదేశించారు. స్థానికంగా అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను, సిబ్బందిని ఆదేశించారు.

మాక్లూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీలించారు. స్థానికంగా నిర్వహిస్తున్న రక్త పరీక్షలు, రోగులకు అందిస్తున్న చికిత్సల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాక్సినేషన్ రూంను సందర్శించి శీతలీకరణ ఉంచిన వాక్సిన్‌లను, స్టోర్ రూంలో మందుల గడువు తేదీలను పరిశీలించారు.

ఆహారం కలుషితం కాకుండా చూడాలి

అనంతరం కలెక్టర్ ఎలియాతండాలో గిరిజన సంక్షేమ బాలికల మినీ గురుకులాన్ని సందర్శించి, విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని పరిశీలించారు. కొత్త బియ్యం కేటాయించడం వల్ల అన్నం కాస్తంత మెత్తగా అవుతోందని నిర్వాహకులు తెలుపగా, గురుకులానికి కేటాయించిన బియ్యం నాణ్యతను కలెక్టర్ తనిఖీ చేశారు. సంబంధిత అధికారులకు ఫోన్ చేసి నాణ్యమైన సన్నబియ్యం కేటాయించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట మాక్లూర్ డిప్యూటీ తహసీల్దార్ పద్మలత, గురుకుల పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ విద్యారాణి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సయ్యద్ అజ్మల్ నయమన్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

సాగునీటి కోసం ఇరిగేషన్ అధికారుల నిర్బంధం

చివరి ఆయకట్టుకు నీరు అందించాలని రైతుల డిమాండ్

నవతెలంగాణ-బోధన్



రైతులతో మాట్లాడుతున్న పోలీసులు

పంటలు చేతికొచ్చే సమయానికి సాగునీరు అందడం లేదని దీంతో ఆరుగాలం శ్రమటోడ్చి సాగు చేసిన పంటలు ఎండిపోతు న్నాయని ఆవేదన చెందుతూ ఇరిగేషన్ అధికారులను రైతులు నిర్బంధించారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా సాలూర మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఇరిగేషన్ అధికారులను రైతులు బంధించారు. సమాచారం అందుకున్న బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు, ఎస్సై మచ్చేందర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని రైతులను సముదాయించి అధికారులను విడిపించారు.

వివరాలు మెయిన్‌లో..

ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ-కామారెడ్డి



ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలని, పనులు మంజూరై ప్రారంభించని వాటిని కన్వర్ట్ చేస్తూ సి సి రోడ్లు నిర్మించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. శుక్రవారం అధికారులతో కలిసి మహాత్మా గాంధీ ఉపాధి హామీ, సమగ్ర కుటుంబ సర్వే, గ్రామీణ ప్రాంతాల్లో పన్నుల వసూళ్లు, ఎల్.ఆర్.ఎస్., త్రాగునీటి సౌకర్యాలు, ఇందిరమ్మ ఇండ్లు అంశాలపై ఎంపీడీఓ లు, తహసీల్దార్లు, ఎంపీఓ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉపాధిహామీ పథకంలో కూలీల సంఖ్య పెంచాలని, కనీసం రోజుకి ప్రతీ గ్రామ పంచాయతీలో 50 మంది కూలీలు పనిచేసే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. ఇప్పటివరకు పనులు మంజూరాయి ఆ పనులు ప్రారంభించని వాటిని కన్వర్ట్ చేస్తూ సి సి రోడ్లు నిర్మించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, మంజూరైన పనులు ప్రారంభించి ఈ ఆర్థిక సంవత్సరం మార్చి 31 లోగా పనులు పూర్తిచేయని వాటిని కూడా కన్వర్ట్ చేసి సి సి రోడ్లు నిర్మించాలనీ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సబ్ కలెక్టర్ కిరణ్మయి, అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ ప్రభాకర్ ,జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జడ్పీ సీఈవో చందర్, సిపిఓ రాజారాం, మున్సిపల్ కమీషనర్ లు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీఓ లు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
నిజామాబాద్
శనివారం మార్చి 01, 2025 www.navatelangana.com

విద్యుత్ తీగలకు చుట్టుకున్న చీర



నవతెలంగాణ-బాల్కొండ

పంటలకు కంచెగా ఏర్పాటు చేసిన చీర గాలికి ఎగిరి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌పై ఉన్న విద్యుత్ తీగలకు చుట్టుకుంది. మండల కేంద్రంలోని ఫకీర్ గుట్ట వద్ద ఓ వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం ఈ ఘటన చోటుచేసుకుంది. దీంతో విద్యుత్ సిబ్బంది వెంటనే స్పందించి సరఫరా నిలిపివేసి విద్యుత్ తీగలపై నుంచి చీరను తొలగించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. కీటకాలు, పక్షులు, అడవి పందుల బారి నుంచి తమ పంటలను కాపాడుకోవడానికి రైతులు పంట చుట్టూ చీరలతో కంచె ఏర్పాటు చేసుకుంటారు. కానీ గాలి వీచినప్పుడు ఇలాంటి ప్రమాదాలు సంభవిస్తాయని, రైతులు అప్రమత్తంగా ఉండి జాగ్రత్త వహించాలని విద్యుత్ అధికారులు సూచించారు.

రాష్ట్రస్థాయి తైక్వాండోకు అమేచుర్ క్రీడాకారులు ఎంపిక

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు అమేచుర్ తైక్వాండో అసోసియేషన్ క్రీడాకారులు 40 మంది తైక్వాండ్‌లో పీవీ, సబ్‌జూనియర్, క్యాడెట్ జూనియ ర్లుగా ఎంపికయ్యారని తైక్వాండో జిల్లా ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్ శుక్రవారం తెలిపారు. వారు మార్చి 1, 2న హైదరాబాద్ యూసఫ్ గూడలోని కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహించే పోటిల్లో పాల్గొననున్నారని తెలిపారు. జిల్లాస్థాయి పోటీల్లో ఎంపికై రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికయ్యారని అన్నారు. రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలో విజయం సాధించాలని క్రీడాకారులకు సూచించారు.



క్రీడలకు ఎంపికైన చిన్నారులు

దర్జీల సమస్యలను అసెంబ్లీలో ప్రశ్నిస్తా

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/ధర్పల్లి/ఆర్మూర్

జాతీయ టైలర్స్ డే సందర్భంగా ఆదర్శనగర్ మేరు టైలర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మేరు సంఘంలో నిర్వహించిన టైలర్స్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహించే విధంగా విశ్వకర్మ యోజన పథకం తీసుకువచ్చిందన్నారు. ఈ పథకం ద్వారా కుల వృత్తులు చేసుకునేవారికి చేయూతగా పని నైపుణ్యాన్ని పెంపొందించే శిక్షణ తరగతులు, శిక్షణ సమయంలో 500 ఉపకారవేతనం ఇవ్వడం జరుగుతుందన్నారు. పనిముట్లు ఇతర పరికరాలకు ఎటువంటి పూచి కత్తు లేకుండా 2 లక్షల వరకు బ్యాంకులు రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. టైలర్స్ పని చేసుకునే మేరు కులస్థులు ఎన్నో సమస్యలతో సతమతం అవుతున్నారని, వాళ్ళ న్యాయపరమైన డిమాండ్లను అసెంబ్లీలో లేవనెత్తుతానని హామీ ఇచ్చారు. మేరు కులవృత్తుల వారికి ఉచిత కరెంటు ఇవ్వాలని, కార్పొరేషన్ ఏర్పాటుకు పరిమితం కాకుండా కుల సంఘం అభివృద్ధికి నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మేరు కుల వృత్తులు చేసుకునే వారికీ ప్రభుత్వం చొరవ తీసుకొని 5 లక్షల ఇన్సూరెన్స్, అలాగే 50 ఏళ్ల పై బడిన వారికి పెన్షన్ సదుపాయం కల్పించాలని అన్నారు. అంతర్జాతీయ టైలర్స్ డే సందర్భంగా ధన్‌పాల్ లక్ష్మి బాయ్, విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5 కుట్టు మిషన్లు ఉచితంగా ఇస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగ కిషన్, జిల్లా అధ్యక్షులు సోమా హనుమంతరావు, నగర అధ్యక్షులు దశరథమ్, కార్పొరేటర్ గడుగు రోహిత్, ఎర్రం సుదీర్, మేరు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధర్పల్లి : మండల కేంద్రంలోని మేరు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం టైలర్స్ డే ఘనంగా నిర్వహించారు. సంఘ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ నేటి రెడీమేడ్ సమాజంలో గ్రామాల్లో దర్జీలు ఇప్పటికి తమ కుల వృత్తిని కొనసాగించడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. పూర్వ కాలం నుండి దర్జీల పాత్ర గొప్పదని అన్నారు. అభిరుచి నచ్చే విధంగా చక్కగా వస్త్రాలను కుట్టడం వారి ప్రత్యేకత అని తెలిపారు. అందుకోసమే ఇప్పటికి దర్జీల వద్ద స్వయంగా వస్త్రాలను కుట్టించుకుంటారని అన్నారు. రెడీమేడ్ వస్త్ర ధారణతో దర్జీలకు ఉపాధిలో మార్పులు వచ్చాయని అన్నారు. దీంతో గ్రామాల్లోని చాలా వరకు యువత తమ ప్రతిభను విదేశాల్లో కనబరుస్తూ ముందుకు సాగటం గొప్ప విషయమని కొనియాడారు. మార్కెట్‌లో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, తమ కస్టమర్లను దూరం చేయకుండా తమ వృత్తిని నమ్ముకొని సేవలు చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ టైలర్లను ఘనంగా సన్మానించారు. అలాగే అందరితో ఆప్యాయతగా ఉండే చిన్న బాలరాజ్‌ను మేరు కులస్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మేరు కులం అధ్యక్షుడు రెబ్బ కిషన్, కొట్టురు శ్రీనివాస్, యువకులు రెబ్బ సతీష్, రెబ్బ రతీష్, రెబ్బ శ్రావణ్, ప్రవీణ్, సంతోష్, సందీప్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్: పట్టణంలోని మేరు సంఘ భవనంలో అంతర్జాతీయ టైలర్స్ డే సందర్భంగా శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మేరు వృత్తిని చేస్తున్న సీనియర్ కార్యకర్తలను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశానికి పట్టణ అధ్యక్షులు రాజుల దేవి రవినాథ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా టైలర్ అసోసియేషన్ అధ్యక్షులు కొట్టూర్ వినోద్, ప్రధాన కార్యదర్శి దీకొండ లక్ష్మణ్, కోశాధికారి గంగాధర్ తదితరులు మాట్లాడుతూ.. వస్త్రాన్ని మనిషి ఆకారానికి తగ్గట్టుగా అందంగా కుట్టి సమాజంలో హుందాగా ఉండేటట్లు చేసేదే మేరు కుల వృత్తి అని అన్నారు. ఈ వృత్తి చాలా గౌరవప్రదమైనదని తెలిపారు. ప్రభుత్వపరంగా కూడా ఆదరించాలని కోరరారు. కార్యక్రమంలో కార్యదర్శి దీకొండ సురేష్, సంఘ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



ధర్పల్లిలో..

లీకేజీల నీటి సమస్యలను గుర్తించి చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-కంఠేశ్వర్

వేసవి కాలంలో లీకేజీల నీటి సమస్యలను గుర్తించాలని సీడీఎంఏ మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించడంతో నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం నీటి సరఫరా టాస్క్ ఫోర్స్ నిజామా బాద్ (డబ్ల్యుఎస్‌టీఎఫ్) సంబంధిత శాఖ అధికారులు, సిబ్బందితో కలిసి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డివిజన్ 52లోని మమ్మదేవి టెంపుల్ ఖిల్లా రోడ్డు ఎదురుగా ఈఈ, పబ్లిక్ హెల్త్‌స్టాఫ్, ఎంఏఈఅండ్ ఎస్‌ఎంసి ఇంజనీరింగ్ వింగ్ సిబ్బందితో కలిసి తనిఖీ చేసి పరిశీలించారు. త్వరిత గతిన పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సైన్స్‌తోనే సమాజ ప్రగతి



కంఠేశ్వర్: చిన్నారులతో మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి



బాల్కొండలో..



ఆర్మూర్: ప్రదర్శనలతో కాంతి స్కూల్ విద్యార్థులు

- శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి
- జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిత్య జీవన శైలిలో సైన్సు చాలా ముఖ్యమైందని జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్ విద్యార్థులకు తెలిపారు. విద్యార్థి దశ నుండి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకున్నప్పుడే సైన్స్ లో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని వారు సూచించారు.ఈ మేరకు శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ స్వచ్ఛంద సంస్థ దివ్యాంగుల పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు జన విజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు, సైన్స్ లో రాష్ట్రపతి అవార్డు గ్రహీత నర్ర రామారావు, జిల్లా సైన్స్ అధికారి గంగా కిషన్, అర్బన్ సిడిపిఓ జిల్లా ఇన్చార్జి సంక్షేమ అధికారిని సౌందర్య, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రాష్ట్రస్థాయి అవార్డు గ్రహీత విజయానందరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మన నిత్య జీవితంలో ప్రతి నిమిషం గడవడం అంటే కేవలం సైన్స్ తో ముడిపడి ఉంటుందని వారు తెలిపారు.. విద్యార్థి దశ నుండి సైన్స్ పట్ల పరిశోధనలు చేసినప్పుడు వారి మెదడులో శాస్త్రీయ దృక్పథం అలవాడుతుందని చెప్పారు. ఎప్పుడైతే శాస్త్రీయ దృక్పథం అనేది పిల్లల్లో అలవాటుతుందో వారికి తెలియకుండానే వారి మెదడు వారి దృష్టి ఎప్పుడు శాస్త్రీయ దృక్పథం వైపు అలాగే వారికి మేధాశక్తి పెరుగుతుందని తెలిపారు. ఈ మేధో శక్తి ద్వారా విద్యార్థుల నడవడిక అలాగే చదువుతోపాటు శాస్త్రీయ పరిజ్ఞానం అలాగే క్రీడల వైపు మరలుతుందని చెప్పారు. పిల్లలు కూడా ఎలాంటి చెడు అలవాట్లవైపు మొగ్గుచూపి ఆస్కారం ఉండదని తెలియజేశారు. స్నేహ సొసైటీ అందుల పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు ప్రదర్శించిన సోలార్ విద్యుత్ ప్రయోగం,జల విద్యుత్ ప్రయోగం, మానవ శ్వాస వ్యవస్థ మరియు ఇతర ప్రయోగాలు చూసి సంతోషం వ్యక్తం చేశారు. ఇంతగా అంధ మానసిక , దివ్యంగా విద్యార్థుల్లో మేధో సంపత్తి పెంచే దిశగా స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య,అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

బాల్కొండ: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శాంభవి హైస్కూల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులకు సైన్స్‌పై ఆసక్తిని పెంపొందించేందుకు పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు సైన్స్‌కు సంబంధించి వివిధ ప్రాజెక్టువర్క్ లను ప్రదర్శించారు. కార్యక్రమంలో చైర్మన్ బొట్ల మధుసూదన్ రాజు, కరస్పాండెంట్ బొట్ల రవీణ్ ప్రసాద్, ప్రిన్సిపల్ ఇంద్రాణి, వైస్ ప్రిన్సిపాల్ మంజుల, ఉపాధ్యాయులు కృష్ణదాస్, సుమలత తదితరులు పాల్గొన్నారు.

పెర్కిట్ ఉన్నత పాఠశాలలో

ఆర్మూర్: మున్సిపాలిటీ పరిధిలోని పెర్కిట్ తెలుగు మీడియం ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ అధ్యక్షతన శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం ఘ నంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రయోగాలు ప్రదర్శించారు. సోలార్ ఇన్సెక్ట్ క్యాచ్‌మెంట్ అనే పరికరం పనితీరును ప్రధానోపా ధ్యాయులు ఉపాధ్యాయులు వీడిసి సభ్యులు అభినందించారు. ఈ పరికరం ముఖ్యంగా పంట పొలాల్లో రాత్రిపూట క్రిమి కీటకాలను ఆకర్షించి పంటలను రక్షించేటట్లుగా రాత్రిపూట రైతులు పొలాలలో తిరుగుతున్నప్పుడు క్రిమి కీటకాల భారీ నుండి రక్షణ కల్పించే విధంగా సౌర శక్తి సహాయంతో పనిచేస్తుందని విద్యార్థి రకీబ్ వివరించారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు సుజాత , డాక్టర్ ఈ పోచన్న రాజ్ కుమార్ , వెంకటరమణ చారి ఉపాధ్యాయుని , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నలంద పాఠశాలలో..

ఆర్మూర్: పట్టణ పరిధిలోని మామిడిపల్లి నలంద హై స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కరెస్పాండెంట్ ప్రసాద్ మాట్లాడుతూ.. భౌతిక శాస్త్రంలో రామన్ ఎఫెక్టు కనిపెట్టిన చంద్రశేఖర వెంకటరామన్ తన పరిశోధన ఫలితాన్ని ధ్రువీకరించిన రోజే భారత ప్రభుత్వం నేషనల్ సైన్స్ డే గా 1987 ఫిబ్రవరి 28 నుంచి జరుపుకుంటున్నామని తెలిపారు. రాయల్ స్విడిస్ అకాడమీ భౌతిక శాస్త్రానికి 1930లో నోబెల్ బహుమతి ప్రదానం చేశారన్నారు. ప్రిన్సిపాల్ సాగర్ మాట్లాడుతూ.. చిన్న నాటి నుంచే పరిశోధనలు చేయడం ద్వారా భవిష్యత్‌కు మంచి బాటలు వేస్తుందని అన్నారు. తొమ్మిదవ తరగతి చదువుతున్న వి ద్యా ర్థు లు జిల్లాస్థాయిలో



ఆర్మూర్: నలంద పాఠశాలలో

ఎం. శ్రీలక్ష్మి సిహెచ్ సహస్ర" సహజ పద్ధతుల ద్వారా వ్యవసాయం "ఎలా చేయాలి ఎలా ఉపయోగించుకోవాలో కండ్లకు కట్టినట్లు వివరించారు. సహజ ఎరువులను ఉపయోగించి పంట దిగుబడులను పెంచాలో తెలిపారు. ఉత్తమ ప్రదర్శన కనబరిచిన వీరిద్దరిని సైన్స్ ఫెయిర్ నిర్వహించిన జిల్లాస్థాయి సైన్స్ ఉపాధ్యాయులు బహుమతులతో సత్కరించారు. మళ్లీ రాష్ట్రస్థాయి లో కూడా మంచి ప్రదర్శన ఇచ్చారు. వీరికి సర్టిఫికెట్స్, మెమోంటస్ తో సత్కరించారు. పాఠశాల యాజమాన్యం ప్రాజెక్టును చక్కగా ప్రదర్శించినందుకు విద్యార్థినిలను శాలువా, మెమోంటోస్‌తో సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

కంజర గురుకుల పాఠశాలలో

మోపాల్: మోపాల్ మండలంలోని కంజర శివారులో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల పాఠశాల, కళాశాలలో జాతీయ సైన్సు దినోత్సవాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ జి విజయ లలిత, దా సి వి రామన్ చిత్ర పటానికి పూలమాల వేశారు. శాస్త్రవేత్తల జీవిత విశేషాలను సైన్స్ గొప్పదనాన్ని ఉపాధ్యాయులు విద్యార్థినులు తమ తమ ఉపన్యాసాల ద్వారా వివరించారు. నిజ జీవితంలో సైన్సు అంశాన్ని విద్యార్థినులు నృత్య ప్రదర్శన ద్వారా అలరించారు,. దాని అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ జి విజయ లలిత ప్రసంగిస్తూ గొప్ప గొప్ప శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థానాలను చేరుకోవాలని అన్నారు. శాస్త్రవేత్తల వేషాధారణలో అందరి ప్రశంసలు అందుకున్నారు. సైన్సు దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం నిర్వహించిన సృజనా త్మకత పోటీలలో భాగంగా పాఠశాల పదవ తరగతి విద్యార్థిని ఎం. శ్రద్ధ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్సె అంశంపై పోస్టర్ మేకింగ్ లో ప్రథమ స్థాయిలో ఎంపికై 3వేల రూపాయల నగదు బహుమతి అందుకుంది. అనంతరం రక రకాల నమూనాలతో ఏర్పాటు చేసిన సైన్సు ప్రదర్శనశాలను ప్రిన్సిపాల్ విజయలలిత ప్రారంభించారు. ఉపాధ్యాయులు, విద్యార్థినులు ఈ ప్రదర్శన శాలను తిలకించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది వినోద, రాజేశ్వరి, రజనీ, సుమలత, వాణి మరియు సురేందర్ మిగతా ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

సిర్పూర్ ఉన్నత పాఠశాలలో..

విజ్ఞానం అనేది వికసించే మానవ మేధస్సుకి దారి చూపుతుందని, వికసించిన విజ్ఞానమే సమాజానికి ప్రగతి బాట వేస్తుందని సిర్పూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం జాతీయ సైన్స్ డే సందర్భంగా సిర్పూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సైన్స్ ఎగ్జిబిషన్ జరిగింది. ఈ సందర్భంగా సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించి విద్యార్థులు తయారుచేసిన వివిధ సైన్స్ పరికరాలను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పరిశీలించి విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సైన్స్ ప్రదర్శనల ద్వారా విద్యార్థులు సైన్స్ ను తమ అనుభవంలోకి తెచ్చుకుంటే జీవితకాలం ఆ విషయాలు గుర్తు ఉంటాయని అన్నారు. సైన్స్ ప్రదర్శన ఏర్పాటు చేసిన సైన్సు ఉపాధ్యాయులు టి.మోహన్ జి.వందనను ప్రధానోపాధ్యాయులు అభినందించారు. విద్యార్థులు ప్రదర్శించిన దాదాపు 30 ఎగ్జిబిట్స్ ప్రత్యేకంగా నిలిచినాయి. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగమణి, అనూరాధ, వసంత, లాటికర్ రాము, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్యామల, గాయత్రినీలేశ్, అక్బర్ బాషా, డా. హజారే శ్రీనివాస్, కాసర్ల నరేష్ రావు, లలిత, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్మూర్: మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ కాంతి హై స్కూల్ లో సైన్స్ డే నిర్వహించారు. సి.వి రామన్ 28 ఫిబ్రవరి 1928న రామన్ ఎఫెక్ట్ అనే ప్రాజెక్ట్‌కు నోబెల్ బహుమతి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం సైన్స్ డే జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొని వివిధ రకాలైన ప్రాజెక్టులు తయారు చేసి వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కాంతి హైస్కూల్ ఫౌండర్ గంగారెడ్డి, డైరెక్టర్ శశాంక్ సైన్స్ టీచర్స్‌తోపాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంతి గంగారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు ఎంతో ఆసక్తి కనబరిచారని ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లలలో సృజనాత్మకత నైపుణ్యం పొందుతుందని కొత్త కొత్త ఆవిష్కరణలు జరుగుతాయని అన్నారు.

శ్రీ భాషిత పాఠశాలలో రోబోటిక్స్ ఎక్స్‌పో

ఆర్మూర్:జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని శ్రీ భాషిత స్కూల్‌లో విద్యా , రోబోటిక్స్ ఎక్స్‌పో ఘనంగా నిర్వహించినట్టు పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ తెలిపారు.. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించే గొప్ప వేదికను పొందారన్నారు. కృత్రిమ మేధస్సు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఆధారిత ప్రాజెక్టులను విద్యార్థులు రూపొందించి ప్రదర్శించారు, ఈ ఎక్స్‌పోలో 12కు పైగా వైవిధ్యమైన ప్రాజెక్టులు ప్రదర్శించారన్నారు. ముఖ్యంగా రోబోటిక్స్ విభాగంలో ఈ ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి:

ఈ ప్రాజెక్టులు విద్యార్థుల సాంకేతిక నైపుణ్యం, సృజనాత్మక ఆలోచనలను ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు. సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, గణిత శాస్త్రాలలో యువతను ప్రోత్సహించేందుకు ఈ ఎక్స్‌పో సహాయపడిందని అన్నారు. ఈ వేడుకను విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హాజరై సందర్శించారు. విద్యార్థుల కృషిని ప్రశంసిస్తూ, ఈ ఎక్స్‌పో వారికి గొప్ప ప్రేరణనిచ్చిందని వారు తెలిపారు.

ముప్కాల్: మండల కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు మండలంలోని రెంజర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'జాతీయ సైన్స్ డే నిర్వహింవహినట్లు ఆయా పాఠశాలాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ప్రదర్శనలను పరిచయం చేస్తూ, వాటి ప్రాముఖ్యతను వివరించారు. ప్రయివేటు, కేజీబీవీ పాఠశాలల్లో సైతం నేషనల్ సైన్స్ దినోత్సవాలను చేపట్టారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ముప్కాల్, రెంజర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.గంగారాం, జక్కుల రవి కుమార్, కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ వినోద, సైన్స్ బోధకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..

అంక్సాపూర్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఫెయిర్...

ఆర్మూర్ :జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జడ్పిహెచ్‌ఎస్ వేల్పూర్ మండలంలోని అంక్సాపూర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఆర్.మల్లేశ్వరి అధ్యక్షతన భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు పీ రఘునాథ్, శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులు దాదాపుగా 50 మోడల్స్ ను తయారు చేసి ప్రదర్శించి వాటి ఉపయోగాన్ని తెలిపారు. వాటిల్లో మెరుగైన వాటికి బహుమతులను ప్రధానోపాధ్యాయులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవిచందర్ ,రాజేంద్ర, దామోదర్ గౌడ్, యమున, శ్రీదేవి, శ్రీలక్ష్మి సదాశివ్ వినోద్, దేవరాజ్, దేవ సుకన్య, జాన్సన్, వేణుగోపాల్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నవీపేట్: మండలంలోని శివతాండ ప్రాథమిక పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు చేసిన ప్రయోగాలను ప్రదర్శించారు. అనంతరం ప్రిన్సిపల్ శివకుమార్ మాట్లాడుతూ.. సైన్స్ పట్ల విద్యార్థులకు అవగాహనతో పాటు శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని అన్నారు. ఈ ప్రయోగాల వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, మమత, పావని పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం జాతీయ విజ్ఞాన శాస్త్ర (సైన్స్ డే) దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఉషా జ్యోతి ఉన్నత పాఠశాలలో విద్యార్థులు నూతన ఆవిష్కరణలతో ఔరా అనిపించారు. విద్యార్థులు విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన సౌర వ్యవస్థ, రుతువులు, విద్యుత్ సరఫరా, నీటి వనరులు, కిరణ జన్య సంయోగ క్రియ, శ్వాస వ్యవస్థ ప్రాముఖ్యత, మొక్కల అంకురు ఉత్పత్తి, మానవ విసర్జక వ్యవస్థ, సమగ్ర వ్యవసాయ వ్యవస్థ, మురికి నీటి శుద్ధి కేంద్రం తదితర నమూనాలను తయారు చేసిన విద్యార్థులు వాటి గూర్చి సమగ్రంగా వివరించారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసి ప్రదర్శించిన విజ్ఞాన శాస్త్ర పరికరాలు చూపరులను ఆకట్టుకున్నాయి. వాటిని పరిశీలించిన పాఠశాల యజమాన్యం విద్యార్థులను అభినందించారు. సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ నిత్యజీవితంలో ప్రతి ఒక్కరికి విజ్ఞాన శాస్త్రం అవసరమని, విజ్ఞాన శాస్త్రం లేని వ్యవస్థ లేదని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు 'నేషనల్ సైన్స్ డే' లోని అక్షరాలలో ఉన్న ఫార్ములాలను పలకలపై ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గిరి, భౌతిక శాస్త్రం ఉపాధ్యాయులు వి.అన్వేష్, ఉపాధ్యాయులు నిరోష, కావేరి, సుమలత, సౌందర్య, రవీణ, శ్రావంతి, సౌమ్య, లావణ్య, శ్రీరాణి, దశరథం, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్ల: తడపాకల్ జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. సీవీ రామన్ చిత్రపటానికి నివాళులు అర్పించి, ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సైన్స్ బోధించే ఉపాధ్యాయులు రామిండ్ల రవికి ని సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్, గంగాధర్, రాములు, రవి, స్వప్న ఋకష్ణప్రసాద్, నవీన్, చక్రపాణి, దేవానంద్ , భూపతి, ఆనంద్, విజయ పాల్గొన్నారు.



ఏర్గట్ల: సర్‌సీవీ రామన్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు



మోపాల్‌లో..



ముప్కాల్‌లో..



కమ్మర్‌పల్లిలో..

నవతెలంగాణ
నమ్మదగిన తెలుగు దినపత్రిక
3
కామారెడ్డి
శనివారం మార్చి 01, 2025 www.navatelangana.com

పౌష్టికాహారంతోనే అనారోగ్య సమస్యలు దూరం


వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారిణి

నవతెలంగాణ-రాజంపేట్(భిక్కనూర్)
పౌష్టికాహారంతోనే అనారోగ్య సమస్యలు దూరమవుతాయని రాజంపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి విజయ మహాలక్ష్మి తెలిపారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అమ్మ ఒడి కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రతి నెల తప్పకుండా వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యుల సంగీత, హెల్త్‌సూపర్‌వైజర్ మంజూర్, గంగామణి, ఏఎన్ఎం కవిత, నాగలక్ష్మి, చంద్రకళ, జ్యోతి, యాదమ్మ ఆశా కార్యకర్తలు, గర్భిణులు పాల్గొన్నారు.

పాము కాదు.. చెట్ల వేర్లు


వేరును తొలగించిన సిబ్బంది

నవతెలంగాణ-బోధన్
సాలూర మండలంలోని ఎస్సీ కాలనీలోని కొంతమంది నివాసాలకు గత కొన్ని నెలలుగా కళాయిలకు తాగునీరు సరఫరా కావడం లేదు. దాంతో కాలనీవాసులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ క్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఈ సమస్యపై కాలనీలోని పలువురు సమస్యను విన్నవించగా.. పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ పంచాయతీ సిబ్బందితో తాగునీరు సరఫరా చేసే పైపులైన్ పరిశీలన కోసం గుంత తవ్వించారు. పైప్‌లైన్‌లో సుమారు 20 అడుగుల మేరకు చెట్ల వేర్లు అల్లుకుపోయి ఉన్నాయి. వాటిని పంచాయతీ సిబ్బందిచే తొలగించి నీటి సరఫరాకు చర్యలు చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి కృషికి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

మేరు కులస్తుల అభ్యున్నతికి సహకరించాలి


పిట్లం: ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందజేస్తున్న మేరు కులస్తులు



బాన్సువాడ పట్టణంలో..


గాంధారిలో..

- **స్థానిక ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావుకు వినతి**

నవతెలంగాణ-విలేకరుల బృందం
పిట్లం : వెనుకబడిన మేరు కులస్తుల అభ్యున్నతికి సహకరించాలని మండల మేరు కులస్తుల సంఘం నాయకులు స్థానిక ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావును కోరారు. శుక్రవారం టైలర్స్ డే సందర్భంగా మేరు సంఘం ఆధ్వర్యంలో తమ డిమాండ్లను పరిష్కరించాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మేరు సంఘం అధ్యక్షులు కోవూరి శివ, ప్రధాన కార్యదర్శి దోమకొండ పవన్ కుమార్, కోశాధికారి ఎన్నవార్ రమేష్ మాట్లాడుతూ.. మేరు కులవృత్తి చేసుకునే ప్రతి ఒక్కరికీ రూ.5లక్షల రుణాన్ని 80శాతం సబ్సిడీ రూపేనా అందజేయాలన్నారు. కుల సంఘం కార్యకలాపాలు కొనసాగించుకునేందుకు మేరు కుల సంఘం భవన నిర్మాణం కోసం ఉచిత స్థలాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. కులవృత్తి చేసుకునే వారికి పని కల్పించుటలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, తదితర ప్రభుత్వ శాఖల వారికి యూనిఫామ్స్ కుట్టించే పనిని స్థానిక మేరు కులస్తుల సంఘానికి ఉపాధి కల్పించాలన్నారు. మేరు వృత్తి (టైలరింగ్)పై ఆధారపడి జీవిస్తున్న 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ నెలకు గానూ రూ.3 వేలు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, వృత్తి దారులందరికీ వ్యక్తిగత, కుటుంబ జీవిత బీమా అందజేయాలన్నారు. టైలరింగ్ వృత్తిధర కార్మికులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరి చేయాలని తెలిపారు. మేరు కులస్తులను బిసి-డి నుంచి బిసి-ఏ జాబితాలోకి మార్చాలన్నారు. మేరు కులస్తుల వితంతులకు ఇందిరమ్మ పెన్షన్ సౌకర్యం కల్పిస్తూ అర్హులైన వారికి రేషన్ కార్డు సౌకర్యం అందజేయాలని కోరారు. అనంతరం మండల తహసీల్దార్ వేణుగోపాల్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో కోవూరి రమేష్, కోవూరు హన్మాండ్లు, రెప సాయిరాం, శ్యామ్, శివ తదితరులు పాల్గొన్నారు.

మేరు కులస్తులను ఆదుకోవాలి..
బాన్సువాడ(నసురుల్లాబాద్) : అంతరించిపోతున్న కులవృత్తులను కాపాడాలని, మేర, దర్జీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలనిని కోరుతూ శుక్రవారం బాన్సువాడ పట్టణంలో మేరు సంఘం కులస్తులు ర్యాలీగా వెళ్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో డీఏఓ విజయ్ కుమార్‌కు మేరు సంఘం సభ్యులు వినతిపత్రాన్ని అందజేశారు. మేరు సంఘం అధ్యక్షుడు హన్మాండ్లు మాట్లాడుతూ.. మేరు వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న 50 ఏళ్లు పైబడిన వారికి పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరారు. మేర సంఘ సభ్యుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పెండ్యాల భాస్కర్, మహేశ్, అంబిక సురేశ్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి : మండల కేంద్రంలో మేరు సంఘం ఆధ్వర్యంలో టైలర్స్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా మేరు కులస్తులు తహసీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ హారికకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఎన్ని ప్రభుత్వాలు మారినా తమ కుటుంబాలు బాగుపడడం లేదని అన్నారు. ప్రస్తుతమైన బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటున్న ప్రభుత్వం తమకు ఇందిరమ్మ ఇండ్లు, పేద కుటుంబాలకు సబ్సిడీతో కూడిన ఆర్థికసాయం అందించి తమకు బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం మండలాధ్యక్షులు సంఘం దశరథ్, ఉపాధ్యక్షులు సాయిలు, బాలయ్య, సంగయ్య, శంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

గాంధారి : ప్రపంచ టైలర్స్ డేను పురస్కరించుకొని మండల కేంద్రంలో మేరు సంఘం ఆధ్వర్యంలో సంఘం సభ్యులందరూ కలిసి కుల దైవమైన శ్రీ శ్రీ శ్రీ శంకర్ దాస్మయ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గాంధారి తహసిల్దార్ సతీష్ రెడ్డికి మేరు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని, మేరు కులస్తుల్లో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ రాజు, సాయిబాబా, నర్సింలు, మోహన్, అరుణ్, రామ్మోహన్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

శబరీమాత ఆశ్రమంలో పల్లకి సేవ


పల్లకి సేవలో పాల్గొన్న గ్రామస్తులు

నవతెలంగాణ-తాడ్వాయి
మండల కేంద్రంలోని శబరీమాత ఆశ్రమంలో శుక్రవారం పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. రకరకాల పూలతో అలంకరించిన పల్లకిలో మాతాజీ ప్రతిమను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పల్లకిని భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండలం లోని ఆయా గ్రామాలతో పాటు వివిధ జిల్లాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నా రు. ఈ కార్యక్రమంలో నల్లవెల్లి గంగారెడ్డి, నరసింహులు, రంగ గంగారం, హరీబా బాపూరావు, పీసు సిద్ధిరాం రెడ్డి, పార్సి సూర్యం, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లు సమయపాలన పాటించాలి


మాట్లాడుతున్న ఐసిడిఎస్ సూపర్వైజర్

- **ఐసిడిఎస్ సూపర్వైజర్ సౌజన్య**

నవతెలంగాణ-రెంజల్
అంగన్వాడీ కేంద్రాలలో టీచర్లు సమయపాలన పాటిస్తూ, మెనూ ప్రకారం చిన్నారులకు భోజనాన్ని అందించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సౌజన్య సూచించారు. శుక్రవారం మండలంలోని వీరన్నగుట్ట అంగన్వాడీ కేంద్రంలో సెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రంలో పరిసరాల పరిశుభ్రత పాటించాలని, విద్యార్థులకు స్వచ్ఛమైన నీటిని అందించాలని సూచించారు. ప్రతి నెల 10వ తారీకులోపు విద్యార్థుల బరువు ఎంతో కొలిచి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని టీచర్లను ఆదేశించారు. బరువు తక్కువగా ఉన్న పిల్లలను గుర్తించి వారిని రెంజల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలన్నారు. మార్చి నెలలో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి ముందుకు రావాలని ఆమె అన్నారు. ప్రీ స్కూల్ కార్యక్రమాలను టీచర్ల చేత చేయించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడీ టీచర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సైన్స్ దినోత్సవం


వర్ని: సైన్స్ ప్రదర్శనను తిలకిస్తున్న జిల్లా సైన్స్ అధికారి గంగాకిషన్

నవతెలంగాణ-విలేకరుల బృందం
జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం ఉమ్మడి జిల్లాలోని పలు ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్ సీవీ రామన్ సైన్స్ అభివృద్ధి కోసం చేసిన సేవలను కొనియాడారు.

బోధన్ : పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(జేసీ)లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రకరకాల ప్రయోగాలు తయారుచేసి ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రతి ఒక్కరి జీవితంలో సైన్స్ ఒక భాగమని కావున అందరూ ఆధునికంగా ఆలోచించి నూతన ఆవిష్కరణలకు ప్రాణం పోయాలని సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సివి రామన్, అబ్దుల్ కలాంలా ఎదగాలి..
మద్నూర్ : విద్యార్థులు సివి రామన్, అబ్దుల్ కలాంలా ఎదగాలని శ్రీ వాసవి హైస్కూల్ సెక్రెటరీ ఉమాకాంత్ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ వాసవి హైస్కూల్ ప్రైవేట్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల సెక్రెటరీ ఉమాకాంత్ మాట్లాడుతూ.. విద్యార్థిని విద్యార్థులు సైన్స్ పరంగా సివి రామన్ అబ్దుల్ కలాం లాంటి శాస్త్రవేత్తలుగా తయారు కావాలని ఆయన కొనియాడారు. విద్యార్థులు శాస్త్రవేత్తలుగా తయారు కావడానికి ఉపాధ్యాయుల కృషి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ పాఠశాలలో విద్యార్థులు 150కి పైగా ప్రయోగ ప్రదర్శనాలు సైన్స్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శశికాంత్, ప్రిన్సిపాల్ వినోద్, సైన్స్ ఉపాధ్యాయులు స్నేహ యాదవ్, పండరి, ఇతర సబ్జెక్టుల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మానవాభివృద్ధికి సైన్స్ ఉపయోగం..
మానవ వికాసాభివృద్ధికి సైన్స్ చాలా ఉపయోగపడుతుందని, సీవీ రామన్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ప్రకృతిని పరిశీలంచాలని పలువురు వక్తలు అన్నారు. తెలంగాణ గురుకుల బాలుర విద్యాలయం, జూనియర్ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రపంచస్థాయిలో విజ్ఞానం మనిషికి మేలు చేయగలదని, నూతన పరిశోధనలను యువత చేయాలని ప్రిన్సిపాల్ నందాల గంగాకిషోర్, పద్యకవి, వ్యాఖ్యాత బి.వెంకట్ తెలిపారు. ప్రపంచానికి గొప్ప విజ్ఞానాన్ని అందించిన శాస్త్రజ్ఞుల జీవిత చరిత్రలను తెలుసుకోవాలని, రామన్ ఎఫెక్ట్‌ను గూర్చి తెలుసుకోవాలని అన్నారు. 6 నుంచి 10వ తరగతి వరకు గల విద్యార్థులు విజ్ఞాన ప్రదర్శనను ఏర్పాటు చేశారు. వైజ్ఞానిక ప్రదర్శన మిగతా విద్యార్థులను ఎంతగానో అలరించిందని వివరించారు. అలాగే 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు వారి వారి అనుభవ విద్యా, మధుర స్మృతులను పంచుకున్నారు. సైన్స్ ఉపాధ్యాయులు వేణుగోపాల్, కె.అశోక్, దత్తాత్రేయ, హన్మాండ్లు, నాగయ్య సంజీవ్, సంతోష్, గణేశ్, గోవింద్, గంగాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నేషనల్ సైన్స్ డే..
నాగిరెడ్డిపేట్ : మండల కేంద్రంలో గల శ్రీ సాయి ప్రైవేట్ పాఠశాలలో నేషనల్ సైన్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన రకరకాల ప్రాజెక్టులను పాఠశాల ఆవరణలో ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ప్రముఖులు సందర్శించారు. ప్రాజెక్టులను తయారుచేసి ప్రదర్శించిన విద్యార్థులకు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రఫీ పాల్గొన్నారు.

కామారెడ్డి(బిబిపేట్) : బిబిపేట్ మండల కేంద్రంలోని తిమ్మయ్యగారి సుశీల నారాయణరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో నేషనల్ సైన్స్ డే ఏర్పాటు చేశారు. అందులో భాగంగానే శుక్రవారం పాఠశాలలో ఆరవ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు 64 ప్రదర్శనలతో సైన్స్ మేళాను నిర్వహించారు. సైన్స్ టీచర్లు విశ్వమోహన్, నాగరాజు, స్వామి, ప్రేమలత, గీతా, తిరుపతి తదితరుల ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిజామాబాద్ : సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎడపల్లిలోని స్థానిక రామ్ మందిర్ పాఠశాలలో జిల్లా సైన్స్ అధికారి గంగాకిషన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు కృపాల్ సింగ్ మాట్లాడుతూ.. పిల్లలందరూ ఆలోచన శక్తిని పెంపొందించుకోవాలని దానికి సైన్స్ ఎంతో సహకరిస్తుందని వివరించారు. జిల్లా సైన్స్ అధికారి గంగాకిషన్ మాట్లాడుతూ.. సివి రామన్ రామన్ ఎఫెక్ట్‌ను ఆమోదించిన రోజు అని విద్యార్థులు వైజ్ఞానిక విషయంలో ఉత్సాహం చూపించాలని సైన్స్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి గంగాకిషన్, పిఆర్‌టియు తెలంగాణ జిల్లా పక్షాన ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కనకపురం రవీందర్, రాష్ట్ర, జిల్లా బాధ్యులు గంగాధర్, జావీద్, జ్యోత్స్న, సుచిత్ర, సావిత్రి, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఏఆర్పీ క్యాంప్ ఉన్నత పాఠశాలలో..
నేటి కంప్యూటర్ యుగంలో విద్యార్థులు సర్ సీవీ రామన్‌ను ఆదర్శంగా తీసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ అన్నారు. మండలంలోని ఏఆర్పి క్యాంప్ ఉన్నత పాఠశాలలో సివి రామన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సురేందర్, ఉపాధ్యాయులు సరిత, స్రవంతి, సాయిలు, జయలక్ష్మి, రాజేశ్వర్, గంగారాం, సౌజన్య శివానంద్ తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట్ : మండల కేంద్రంలోని బాలిక ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించినట్లు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శోభ రాణి అన్నారు. సైన్స్ నిత్య జీవితానికి ముడిపడి ఉందని మూఢనమ్మకాలకు చోటు లేదని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు మొత్తం 48 ప్రదర్శనలను ప్రదర్శించారు. భౌతిక రసాయన శాస్త్రాలకు సంబంధించిన 36, జీవశాస్త్రానికి సంబంధించిన 12 ప్రదర్శనలను విద్యార్థులు ఆసక్తిగా ప్రదర్శించి, వివరించారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో, ఉపన్యాసాలతో సైన్స్ ప్రాధాన్యతను తెలిపారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు నిర్మల, సరిత, ప్రసన్న, సిఆర్‌పి సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వర్ని: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో శుక్రవారం పలు ప్రభుత్వ పాఠశాలలో, ప్రయివేట్ పాఠశాలలో సైన్స్ కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలో మ్యాట్రిక్స్ హై స్కూల్ (ఇంగ్లీష్)లో విద్యాసంస్థల్లో సైన్స్ కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన ప్రయోగాలను వీక్షించడానికి ముఖ్య అతిథిగా జిల్లా సైన్స్ అధికారి గంగాకిషన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాలలో విద్యార్థులు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనలు అధికారిని అకట్టుకున్నాయి. విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, ఉపన్యాస, ప్రయోగాలు పోటీలు నిర్వహించిన గెలుపొందిన విజేతలకు అయన చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైన్స్ అనేది ఈ రోజులలో ముఖ్యపాత్ర వహిస్తుందని తెలిపారు. సైన్స్ మనిషికి నిరంతరం పక్రియ లాంటిదని అయన అన్నారు. రాబోయే రోజులలో నేటి విద్యార్థులు కొత్త ఆవిష్కరణలను రూపొందించి గొప్ప శాస్త్రవేతలు అవ్వాలని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నవీన్ కుమార్, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.


నాగిరెడ్డిపేట్‌లో..


లింగంపేట్‌లో..


మద్నూర్‌లో..

పశువులకు గర్భకోశ శిబిరం


చికిత్స చేస్తున్న పశు వైద్యాధికారి సంతోష్

నవతెలంగాణ-పిట్లం
పశువుల ఉచిత గర్భకోశ శిబిరానికి మంచి స్పందన లభించినట్లు మండల పశు వైద్యాధికారి సంతోష్ తెలిపారు. శుక్రవారం మండలంలోని గౌరారం తండాలో పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశుగర్భకోశ చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాడి రైతులకు చెందిన 22 పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్సలు, 4పశువులకు సాధారణ చికిత్సలు, 20 దూడలకు నట్టల మందులు అందజేసి ఇతరాత్ర పశువులకు పరీక్షలు నిర్వహించి పాడి రైతులకు పలు సూచనలు, సలహాలు అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పశుగణనాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణ అధికారి డాక్టర్ ముజీద్ హైమద్, సూపర్వైజర్ తిరుపతి, గోపాలమిత్ర శ్రావణ్, రాములు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి తోడ్పడండి

నవతెలంగాణ-వర్ని
పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని పంచాయతీ సెక్రటరీ సాయిలు ప్రజలకు సూచించారు. మండలంలోని ఎస్ఎన్‌పురం గ్రామంలో సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ శుక్రవారం పన్నులు వసూలు చేశారు. ప్రతి కుటుంబ యాజమానులు ఇంటి పన్ను, నీటి కుళాయి పన్ను, వ్యాపార వృత్తి పన్నులు సకాలంలో చెల్లించాలని తెలిపారు. పంచాయతీ సిబ్బంది పన్నుల వసూలు కోసం వస్తే వారితో దుర్భాషలాడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నేడు వీరభద్రుడి జాతర

నవతెలంగాణ-రెంజల్
మండలంలోని వీరన్నగుట్ట గ్రామంలో వీరభద్రుడి జాతర శనివారం నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. సుమారు 200 సంవత్సరాల కిందట వెలసిన వీరభద్రుడికి ప్రతి ఏటా శివరాత్రి అయిన తర్వాత మూడో రోజు ఇక్కడ జాతర జరుగుతుందని వారు తెలిపారు. ఈ జాతరకు చుట్టుపక్కల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. జాతర పురస్కరించుకొని వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి రెంజల్ గ్రామం నుంచి వీరభద్రుడి విగ్రహాలను డప్పు వాయిద్యాలతో తీసుకువచ్చి అగ్నిగుండం ద్వారా వీరభద్రుడు ఆలయంలో ప్రతిష్ట చేయడం ఆనవాయితీగా వస్తోందని వారు తెలిపారు. మండలంలోని రెంజల్, దండిగుట్ట, కళ్యాపూర్, దూపల్లి, కూనేపల్లి, బాగేపల్లి తదితర గ్రామాల నుంచి భక్తులు హాజరవుతారని గ్రామస్తులు పేర్కొన్నారు.

గోదావరిలో నీటి ప్రవాహం పెరిగే అవకాశం



- **గోదావరి తీరం వైపు వెళ్లొద్దు**
- **ఎస్ఐ ఈ.సాయన్న**

నవతెలంగాణ-రెంజల్
మార్చి 1న (నేడు) మహారాష్ట్రలోని బాబ్లీ గేట్లను ఎత్తి వేయనున్న సందర్భంగా గోదావరి లో నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉందని రెంజల్ ఎస్ఐ ఈ. సాయన్న పేర్కొన్నారు. గోదా వరి తీరం వెంబడి పశువుల కాపరులు, గోదావరిలో పుణ్యస్నానాలను ఆచరించే భక్తులు తగు జాగ్రత్తలను పాటించాలని ఆయన సూచించారు. బ్రిడ్జి పైకి కూడా ఎవరు వెళ్లకూడదని అయన తెలిపారు. కందకుర్తి గ్రామ ప్రజలు వివిధ పొలం పనులకు గోదావరి తీరాన వెళ్లే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలను పాటించాలని ఆయన సూచించారు. ఆలయ కమిటీ సభ్యులు, రెవెన్యూ సిబ్బం ది గోదావరి తీరాన శనివారం అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు.

యువత సన్మార్గంలో నడవాలి


మాట్లాడుతున్న కీర్తన్కర్ రాందాస్

నవతెలంగాణ-జుక్కల్
యువత సన్మార్గంలో నడుచుకోవాలని తప్పకుండా అనుకున్నవన్నీ సాధించగలరని ఖాసింపూర్ కీర్తన్కర్ రాందాస్ అన్నారు. శుక్రవారం పడంపల్లి గ్రామంలోని హనుమాన్ మందిర ప్రాంగణంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సప్తహ కార్యక్రమంలో గ్రామం లోని అందరికీ మహా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా కీర్తన్కర్ రాందాస్ మాట్లాడుతూ.. యువత చెడుదోవ పట్టకుండా మంచి మార్గంలో నడుచుకోవాలని, వారి భవిష్యత్తును వారే నిర్ణయించుకుని మంచిమార్గాన పోతే వారికి రాబోయే రోజులలో మంచి భవిష్యత్తు ఏర్పడుతుందని అన్నారు. సప్తహ కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ భారీగా తరలిరావడంతో భక్తులతో కిక్కిరిసిపోయింది. శివరాత్రి రోజు ప్రారంభమైన సప్తహ కార్యక్రమం ఏడు రోజులు జరపడం ఆనవాయితీగా వస్తుంది. కాగా శుక్రవారం నాటికి మూడవరోజు పూర్తి అయ్యింది. కార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఆలయానికి ఇత్తడి పూజ సామగ్రి అందజేత



నవతెలంగాణ-భిక్కనూర్
భిక్కనూర్ పట్టణ కేంద్రంలోని శ్రీ సంతోషిమాత ఆలయానికి శుక్రవారం పట్టణానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రమేష్ గుప్తా ఇత్తడి పూజ సామగ్రిని ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు, ప్రముఖ వ్యాపారవేత్త, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పురాం రాజమౌళికి అందజేశారు. ఈ సందర్భంగా దాతను సన్మానించి, ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

సిహెచ్‌సిని పరిశీలించిన డిసిహెచ్‌ఎస్

నవతెలంగాణ-నవీపేట్

మండలకేంద్రంలోని సిహెచ్‌సిని జిల్లా ఆసుపత్రుల సర్వీసెస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో డెలివరీ, ఓపి, ఐపి రికార్డులను పరిశీలించి ఆసుపత్రిలో పరిశుభ్రతను పాటించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆయన వెంట డిప్యూటీ డిఎంహెచ్‌ఓ తుకారాం రాథోడ్, వైద్యాధికారిని కావ్య వైద్య సిబ్బంది ఉన్నారు.



మాట్లాడుతున్న డీసీహెచ్ఎస్ శ్రీనివాస్

ఈద్గాలలో సౌకర్యాలు కల్పించాలి

- మర్కజ్ కమిటీ వినతి

నవతెలంగాణ-ఆర్మూర్

రాబోయే రంజా న్ సందర్భంగా పట్టణం పాటు పెర్కిట్, మామిడిపల్లి ఈద్గాలలో మొరం, టెంటు, నీటి సౌకర్యం కల్పించాలని శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రాజు కు మర్కజ్ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మర్కజ్ కమిటీ అధ్యక్షులు ముహినుద్దీన్ మాట్లాడుతూ పట్టణంలోని పలు ఈద్గాలను శుభ్రం చేయించి పిచ్చి మొక్కలు తొలగించి విద్యుత్ సౌకర్యం కల్పించాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మర్కాజ్ కమిటీ ఉపాధ్యక్షులు అతిక్, సెక్రటరీ అబ్దుల్ రెహమాన్, జాయింట్ సెక్రెటరీ రిజ్వాన్, సాజిద్ భాయ్, కజిన్, ముఖీమ్, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న మర్కజ్ కమిటీ సభ్యులు

అంకితభావంతో విధులు నిర్వహించాలి

- జిల్లా మలేరియా అధికారి తుకారాం రాథోడ్

నవతెలంగాణ-మాక్లూర్



అధికారులు అంకితభావంతో విధులు నిర్వహించాలని జిల్లా మలేరియా అధికారి తుకారాం రాథోడ్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిఎచ్ఓ గౌరిషెట్టి వెంకటేశం ఉద్యోగ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తమ విధులను బాధ్యతగా నిర్వహించాలని అన్నారు. వెంకటేశం సహా ఉద్యోగులలో కలిసి మెలిసి ఉండేవారని, ఉద్యోగం బాధ్యతగా నిర్వహించేవారని తెలిపారు. అనంతరం ఆయనను సన్మానించారు. ఆయన పుట్టినరోజు కావడంతో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డీఐఒ శివశంకర్, డా. ప్రకాష్, సయ్యద్ అజ్మల్ నయమన్, ల్యాబ్ టెక్నీషియన్ పార్థసారథి, సూపర్ వైజరు ప్రమీల, సుధాకర్, ఏఎన్ఎం లు, ఆశావర్కర్లు, ఆఫీస్ సబట్ నెంట్ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆస్తి పన్ను బకాయిలు చెల్లించని దుకాణాలు సీజ్

- బకాయిలు ఎప్పటికప్పుడు చెల్లించాలి
- చెల్లించకపోతే చర్యలు తప్పవు
- నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఆస్తిపన్ను బకాయిలు చెల్లించని దుకాణాలను నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ సీజ్ చేశారు. నగరంలోని పలు దుకాణాలు ఆస్తి పన్నుల బకాయిలు ఉండడంతో శుక్రవారం నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ రంగంలోకి దిగి ఎందుకు కట్టడం లేదని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్ మాట్లాడుతూ.. దుకాణదారులు తప్పనిసరిగా ఆస్తి బకాయి బిల్లులు ఎప్పటికప్పుడు చెల్లించాలన్నారు. లేకుంటే నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. చెల్లించకపోతే చర్యలతో పాటు షాప్‌లను సీజ్ చేశామని తెలిపారు. అనంతరం వినాయక్ నగర్ డివిజన్-23లో గల అరుణ్ ఐస్‌క్రీం షాప్ గత కొన్ని సంవత్సరాలుగా ఆస్తి పన్ను బాకాయిలు ఉన్నందున వాటిని కట్టాలని కోరగా సమయం ఇవ్వమని కోరారు. ఆ షాపు యజమానికి నోటీస్ ఇచ్చి ఆ షాప్ సీజ్ చేశారు. యాదగిరిబాగ్ వినాయక్ నగర్‌లో షాపు 30వేలు చెల్లించలేదు. దీంతో షాపు ను సీజ్ చేశారు. ఎల్‌జీ షో రూమ్ వినాయక్ నగర్‌లో 2 లక్షల బకాయి ఉందని, వినాయక్ నగర్ నగర్ లోని ఐడిఎఫ్‌సి బ్యాంక్ 4 లక్షల బకాయి, విశాల్ మార్ట్ వినాయక నగర్ 4 లక్షల బకాయి ఉందని తెలిపారు. ఈ షాపులన్నిటిని సీజ్ చేయడం జరిగిందన్నారు. అలాగే ప్రతిరోజు కొనసాగుతుందని ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన గురుకుల డిగ్రీ కళాశాలకు న్యాక్ (బీ) గ్రేడ్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



న్యాక్‌గ్రేడ్ ఉత్తర్వులను అందుకుంటున్న ప్రిన్సిపల్ సైదా జనబ్

నిజామాబాద్ గిరిజన సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలకు అరుదైన గౌరవం దక్కింది. కళాశాల ప్రారంభమైన ఐదేళ్ల కాలానికే న్యాక్ (బీ) హెూదాను సాధించింది. ఈ నెల 19, 20న జాతీయ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ బృందం పర్యటించి కళాశాల సముపార్జించిన ప్రగతిని న్యాక్ (బీ) హెూదా ప్రకటిస్తూ జాతీయ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ సమాచారం పంపినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సైదా జైనబ్ తెలిపారు. నిజామాబాద్ గిరిజన సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాల 2017 లో ఏర్పాటైంది. ప్రస్తుతం నగర శివారులోని నాగారంలోగల ప్రభుత్వ యూత్ ట్రైనింగ్ సెంటర్ లో కొనసాగుతుంది. గిరిజన మహిళలకు ఉన్నత విద్యను అందించడమే లక్ష్యంగా పని చేస్తున్న ఈ కళాశాల నుండి ప్రతియేటా వందకుపైగా మహిళలు పట్టభద్రులుగా మారుతున్నారు. గతంలో బాల్య వివాహాలు, డ్రాపౌట్ సమస్యలతో సతమతమయ్యే గిరిజన మహిళలు ఈ కళాశాల ఏర్పాటుతో ఉన్నత విద్యను అందిపుచ్చుకుంటున్నారు. లైఫ్ సైన్స్ విభాగంలో తమ అభిరుచికి తగిన విద్యను అభ్యసిస్తున్నారు అని. బీజెడ్‌సీ, ఎంపీసీఎస్, ఎంజెడ్‌సీ, బీబీఏ, ఎంపీసీఎస్ గ్రూపులలో గిరిజన అమ్మాయిలు డిగ్రీ విద్యలో చేరుతున్నారు.

న్యాక్ గ్రేడ్ హెూదా కోసం తీవ్ర కృషి జిల్లాకే గర్వకారణం..


కళాశాలకు న్యాక్ ద్వారా మంచి గ్రేడ్ పొందేందుకు కళాశాల ప్రిన్సిపల్ సైదా జైనబ్, అధ్యాపకులు తీవ్రంగా కృషి చేశారు. గత ఐదేళ్లుగా కళాశాల సిబ్బంది ఈ పనిలో మునిగిపోయారు. ఓ వైపు విద్యార్థులకు సిలబస్ బోధిస్తూనే.. మరోవైపు న్యాక్ సంబంధిత పనుల్లో తలమునకలయ్యారు. ఏడు క్రైటీరియాల్లో కళాశాల న్యాక్ హెూదా కోసం దరఖాస్తు (ఎస్ఎస్ఆర్) సమర్పించింది. దీనిపై న్యాక్ నియమించిన త్రిసభ్య కమిటీ ఈ నెల 19, 20 తేదీల్లో తనిఖీలు చేపట్టింది. కౌన్సిల్ చైర్మన్, మాజీ వైస్ ఛాన్సలర్ భారతి, సభ్యులు ప్రొఫెసర్ ఖాలిద్ ఆజం, ప్రొఫెసర్ గురునాథ్ వైద్య అన్నీ అంశాలపై క్షుణ్ణంగా పరిశీలన చేశారు. అనంతరం వారి నివేదిక ఆధారంగా న్యాక్ అధికారులు గిరిజన గురుకుల డిగ్రీ కలశాలకు బీ ప్లస్ ప్లస్ హెూదా కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

సమిష్టి కృషితో సాధించాం: ప్రిన్సిపల్ డాక్టర్ సైదా జైనబ్

కళాశాల సిబ్బంది, విద్యార్థుల శ్రమతోనే ఈ విజయాన్ని సాధించగలిగాం. ఉన్నతాధికారుల సహకారంతో తగిన నిధులు విడుదల చేయడం వల్ల కళాశాలలో తగిన సౌకర్యాలు కల్పించాం. న్యాక్ బీ ప్లస్ ప్లస్ రావడం మాకు శుభసూచిక. ఐదేళ్ల కాలంలోనే ఈ ఘనత సాధించడం సాధారణ విషయమేమీ కాదు.

నిశిత డిగ్రీ కళాశాలలో గెట్ టు గెదర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



నాట్యం చేస్తున్న విద్యార్థినులు

నిశిత డిగ్రీ కళాశాల (అటానమస్) నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో డాట సైన్స్ చదువుతున్న ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు కలిసి ఫ్రెష్ మిట్ ఫినారీ 2025" "గెట్-టు -గెదర్ పార్టీ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ పార్టీలో విద్యార్థులు ఆటలతో, పాటలతో అందరిని అలరించారు. తృతీయ సంవత్సరం విద్యార్థులు జూనియర్ విద్యార్థులతో కళాశాలతో అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ నిఖిల్, చీఫ్ ప్యాట్రన్ వినయ్ కుమార్, కో- ఆర్డి- నేటర్ రాజు, డైరెక్టర్ డా. ఓఎం షేక్, ప్రిన్సిపాల్ డాక్టర్ స్వప్న , డేటా సైన్స్ విభాగాధిపతి అధ్యాపక బృందం మధుసూదనా చారి పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు 57 పరీక్ష కేంద్రాలు

- పరీక్ష రాయనున్న 36,222 మంది విద్యార్థులు
- నెట్‌లో నుంచి హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు : డీఐఈవో

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మార్చ్ 5వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఇంటర్ వార్షిక పరీక్షలకు జిల్లాలో మొత్తం 36,222 మంది విద్యార్థులు హాజరుకానున్నారని, వీరి కోసం మొత్తం 57 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ శుక్రవారం తెలిపారు. జిల్లాలో మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 15,053కాగా, ఒకేషనల్ విద్యార్థులు 2,736 మొదటి సంవత్సరం మొత్తం 17,789 విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. రెండవ సంవత్సరం జనరల్ రెగ్యులర్ 13,944 మంది విద్యార్థులు, ప్రైవేటు(సప్లిమెంటరీ) 2,128 మంది విద్యార్థులు, ఒకేషనల్ రెండవ సంవత్సరం రెగ్యులర్ 2,042 మంది విద్యార్థులు, ప్రైవేటు 319 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. జిల్లాలో 16 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, రెండు ఎయిడెడ్ జూనియర్ కళాశాలలు, రెండు సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలు, 7 మోడల్ జూనియర్ కళాశాలలు, రెండు మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలు, ఒక బీసీ వెల్ఫేర్ జూనియర్ కళాశాల, 26 ప్రైవేటు జూనియర్ కళాశాలలు, ఒక ప్రభుత్వ హై స్కూల్ ను పరీక్ష కేంద్రాలుగా కేటాయించామని జిల్లా ఇంటర్ విద్యాధికారి తెలియజేశారు.



మాట్లాడుతున్న ఇంటర్ జిల్లా విద్యాధికారి రవికుమార్

సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు

జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పరీక్షల నిర్వహణకు జిల్లాలోని 57 పరీక్ష కేంద్రాలను ఎప్పటికప్పుడు జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ కన్వీనర్‌గా తాను, మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 8 మంది సిటింగ్ స్కాడ్‌లు, ఒక హైపవర్ కమిటీ, జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు ముగ్గురు తనిఖీలు చేస్తూ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు కృషి చేసినట్టు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి చీటీలు తీసుకొచ్చిన మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు అవుతాయని స్పష్టం చేశారు. విద్యార్థులు తమ భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకొని బాగా చదువుకొని పరీక్షలకు హాజరు కావాలని సూచించారు.

సీసీ కెమెరాల నిఘాలోనే పరీక్షలు

మార్చ్ 5 నుండి ప్రారంభం కానున్న పరీక్షల నిర్వహణ కోసం శుక్రవారం నిజామాబాద్ ప్రభుత్వ బాలుర (ఖిల్లా) జూనియర్ కళాశాలలో నిర్వహించిన చీఫ్ సూపరింటెండ్లు, డిపార్మెంటల్ అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాల నిఘాలోనే పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాటు చేశామని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ అన్నారు. పరీక్షలు పూర్తయిన వెంటనే సమీపంలోని పోస్ట్ ఆఫీస్‌లలో జవాబు పత్రాల బండళ్లను నిక్షిప్తం చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో సెల్‌ఫోన్ గాని ఇతర సాంకేతిక గాడ్జెట్‌లను తీసుకురాకుండా చూసే బాధ్యత సిఎస్, డిఓలదే బాధ్యతని అన్నారు.

ఎంపీడీవోల సంఘం జిల్లా కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ


ఎంపిడిఓల సంఘం జిల్లా అధ్యక్షునిగా గంగుల సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా బి. శ్రీనివాస రావు, కోశాధికారిగా రామ్ నారాయణ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి సాయ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం నిజామాబాద్ జిల్లా 2025- 2027 సంవత్సరానికి కార్యవర్గ ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు. జిల్లాకేంద్రంలోని డీఆర్‌డీవో కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు. కోశాధికారిగా రాం నారాయణ. ఉపాధ్యక్షులుగా నీలవతి, ఉపాధ్యక్షులుగా రాములు నాయక్, జాయింట్ సెక్రటరీ గా వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా నాగ్‌నాథ్, పబ్లిసిటీ సెక్రటరీగా సతీష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా బాల కిషన్, శంకర్, తిరుమల, రాజా శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మార్చి 31 వరకు ఓటీఎస్ పెంపు

- ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షులు కుంట రమేష్ రెడ్డి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఖాతాదారులకు నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల సభ్యులు కాలపరిమితి ముగిసిన దీర్ఘకాలిక రుణాల చెల్లింపుకోసం వన్‌టైం సెటిల్‌మెంట్ (ఓటీఎస్)ను మార్చి 31 వరకు పెంచినట్టు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షులుకుంట రమేష్ రెడ్డి తెలిపారు. ఈమేరకు శుక్రవారం బ్యాంకు కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండున్నర సంవత్సరాలుగా దీర్ఘకాలిక రుణాల చెల్లింపు కాల పరిమితి ముగిసిన రుణాలకు ఏకకాల పరిష్కార పథకం రూపొందించిన విషయం రైతు సోదరులందరికీ తెలిసిందేనన్నారు. ఈ సంవత్సరం ఏకకాల పరిష్కార పథకంలో భాగంగా వాయిదా మీరిన వడ్డీలో 40శాతం వడ్డీ రాయితీ, అపరాధ వడ్డీ లో 100శాతం వడ్డీ రాయితీ వెసులుబాటు కల్పించినట్టు చెప్పారు. ఈ అవకాశం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా బట్వాడా చేసిన దీర్ఘకాలిక రుణాలకు నేరుగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా బట్వాడా చేసిన నాన్ ఫామ్ సెక్టర్, స్వయం సహాయక సంఘాలు, జాయింట్ లయబిలిటి గ్రూప్ దీర్ఘకాలిక మార్టిగేజ్ రుణాలకు వర్తించునని తెలిపారు. దీనికి ఈనెల 31 వరకు అవకాశం ఉందని, రైతు సోదరులందరు ఈ అవకాశవంసద్వినియోగం చేసుకొని లాభం పొందాలని పేర్కొన్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా రైతులందరికీ సన్నరకం వడ్లకు క్వింటాల్ నకు రూ.500బోనస్ రాష్ట్ర ప్రభుత్వం రైతుల బ్యాంకు ఖాతాలలోకి జమ చేసిందని తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా యూరియా కొరత లేదని అన్నారు. సమావేశంలో బ్యాంకు ఉపాధ్యక్షులు నల్ల చంద్రశేఖర్ రెడ్డి, డైరెక్టర్ లింగయ్య పాల్గొన్నారు.



శ్రీ చైతన్య పాఠశాలలో నేషనల్ సైన్స్ డే



ప్రాజెక్టులను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/బాల్కొండ

నిజామాబాదులోని వినాయకనగర్ లో గల శ్రీ చైతన్య పాఠశాలలో నేషనల్ సైన్స్ డే సందర్భంగా నగర సిఐ శ్రీనివాసరాజు, ఎస్ఐ శ్రీకాంత్ , డాక్టర్ సీతారామరాజు పాఠశాలకు ముఖ్య అతిథులుగా విచ్చేసి పాఠశాల విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల ప్రాజెక్టులను చూసి పిల్లలను, వారికి సహకరించిన ఉపాధ్యాయులను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల పిల్లల్లో శాస్త్ర పరమైన దృక్పథం పెంపొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ శ్రీధర్, శ్రీవిద్య, ఏజీఎం సతీష్ రెడ్డి, అకాడమీక్ కో ఆర్డినేటర్ మహిపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ రామకృష్ణ చౌదరి, డీన్ సుంకరి రాజ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాల్కొండ : జాతీయ సైన్స్‌డే సందర్భంగా చిట్టాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైన్స్ ప్రాధాన్యతను గూర్చి సివి రామన్ గూర్చి ఉపన్యాస పోటీలను నిర్వహించారు. విద్యార్థులు తయారుచేసిన మోడల్స్ ను ప్రదర్శించి, వాటి గురించి వివరించారు. సైన్స్‌కు సంబంధించి వివిధ చిత్రాలను రంగురంగుల రంగవల్లికలతో అలంకరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గణిత ఉపాధ్యాయులు డాక్టర్ తంగుడిగె ఫణీంద్ర రాసిన సైన్స్ గొప్పదనం గురించి పద్యాలు విద్యార్థులు పాడి అందరిని ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, భృగు మహర్షి, పద్మ, సుదర్శన్, నర్సారెడ్డి, రామారెడ్డి, శ్రీనివాస్, రాజేందర్ గౌడ్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఫ్యాషన్ డిజైనింగ్, హెూటల్ మేనేజ్‌మెంట్‌తో ఉపాధి

- ఇన్ఫినిటీ ఎఫ్ కాలేజీ వారి టెక్స్ టైల్ ఎక్స్‌పోలో ఎమ్మెల్యే ధన్‌పాల్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఇన్ఫినిటీ ఎఫ్ కాలేజీ వారి ఫ్యాషన్ డిజైనింగ్ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కళ్యాణం మండపంలో భారత్ టెక్స్ టైల్ ఎక్స్ పో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్పాల్ సూర్యనారాయణ గుప్తా, నగర మాజీ మేయర్ దండు నీతు కిరణ్, మాజీ జెడ్పీ చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావు హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ సంస్కృతి సంప్రదాయాలు వస్త్రాల్లో కనపడుతుందని తెలిపారు. వస్త్రాలను ధరించడం, వస్త్ర అలంకరణ వాటి ప్రాముఖ్యత అంశాలు విద్యార్థులకు తెలిపారు. కళాశాలలో ఫ్యాషన్ డిజైనింగ్, హెూటల్ మేనేజ్మెంట్ అంశాలు నేర్పించడం, దానితో వారికి ఉపాధి అవకాశాలు లభించడం, యువత ఉద్యోగ అవకాశాలు కల్పించడం సంతోషకరమైన విషయమని అన్నారు. ఇన్ఫినిటీ కళాశాల వారు విద్యార్థులకు ఉపాధిని కల్పించడంపట్ల కళాశాల ప్రిన్సిపాల్, మేనేజింగ్ డైరెక్టర్ రత్నాకర్‌ను ప్రశంసించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

వరి సాగులో

నీటి యాజమాన్య పద్ధతులు పాటించాలి

నవతెలంగాణ-భీంగల్ రూరల్

వరి సాగులో నీటి యాజమాన్య పద్ధతులు పాటించా లని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ కమ్యూనిటీ ఫెసిలిటేటర్ నోముల మహేందర్ అన్నారు. మండలంలోని పురాణిపేట్ గ్రామంలో శుక్రవారం డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తడి - పొడి సాగుపైన అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కలుపు తొలగించిన తర్వాత పొట్ట దశ సమయం వరకు ఎక్కువ నీరు అవసరం ఉండదని తెలిపారు. కేవలం 45 తడులతో తడి పొడి విధానంలో సాగు చేయవచ్చని సూచించారు. ఈ విధానంలో 30 సెంటీమీటర్ల ఎడబ్ల్యూడీ పైపును 15 సెంటీమీటర్ల వరకు రెండు సెంటీమీటర్ల ఎడంలో రంధ్రాలు చేసుకొని జల్లెడ మాదిరి తయారు చేసుకుని దీన్ని పొలం గట్టు నుంచి మీటర్ దూరంలో భూమికి సమాంతరంగా మునిగిపోయేలా అమర్చుకోవాలని అన్నారు. ఈ పద్ధతి పాటిస్తే నీటి వృధాను అరికట్టడంతో పాటు వరి పంట నుండి వెలువడే మీథేన్ వాయు వల్ల కలిగే గ్లోబల్ వార్మింగ్‌ని తగ్గించవచ్చన్నారు. రైతులకు ఏడబ్ల్యూడి పైపులు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో గ్రామ రైతులు, సుంకరి.గంగయ్య, దైడి సురేష్, హెచ్.ప్రశాంత్ , శ్రీరామ్ సాగర్,గోపాల్ , రమేష్, బాలరాజు, కస్తూరి బాలరాజు, సుంకరి. బావన్న రైతులు పాల్గొన్నారు.



ఏర్గట్ల విద్యార్థికి రాష్ట్రస్థాయి బహుమతి

నవతెలంగాణ-ఏర్గట్ల



జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విఆర్ శర్మ నిర్వహించిన కౌమార బాలల రాష్ట్రస్థాయి సైన్స్ ఫిక్షన్ పోటీల్లో ఏర్గట్ల జడ్పీహెచ్ఎస్ లో 7 వ తరగతి చదువుతున్న రూపక్ రాసిన పవర్ మిషన్ కథకు రాష్ట్రస్థాయి బహుమతి లభించిందని, ఈ బహుమతి కింద వెయ్యి రూపాయల నగదు బహుమతి,ప్రశంసా పత్రం అందజేస్తారని తెలుగు పండితులు ప్రవీణ్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణాచారి, ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

అడవుల సంరక్షణకు

ప్రతి ఒక్కరూ సహకరించాలి

- ఎంపిడిఓ అనంతరావు
- రేంజ్ అధికారి రవి మోహన్ భట్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి భాధ్యత అని,అటవీ ప్రాంతంలో అగ్ని ప్రమాదాలు సంభవించే సమయంలో ప్రతి పౌరుడు తమవంతు భాధ్యతను నేరవేర్చాలని, అటవీ శాఖ అధికారులకు వెంటనే సమాచారం అందించే విధంగా చూడాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనంత్ రావు, రేంజ్ అధికారి రవి మోహన్ భట్ అన్నారు. శుక్రవారం ఇందల్‌వాయి ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో అయా శాఖల అధికారులు, ప్రజలు, రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనంత్ రావు, రేంజ్ అధికారి రవి మోహన్ భట్ పాల్గొని మాట్లాడారు. ఎండా కాలంలో రహదారి వెంట రాకపోకలు సాగించే వారు , పశువులను, మేకలు గొర్రెలు మేతకు తీసుకొని వెళ్లేవారు తమ వేంట అగ్గి పెట్టె ఉంచుకోవద్దని, అటవీ ప్రాంతంలో బీడీలు, సిగరెట్లు తాగి అగ్గి ఆరక ముందే పడేస్తుంటారని తెలిపారు. ఇంకొందరు బీడీ ఆకు కోసం అడవికి నిప్పుపెట్టి పర్యావరణాన్ని దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిపై నిఘా పెట్టాలని అనానరు. ప్రమాదవశాత్తు అటవీ ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరిగితే రేంజ్ కార్యాలయంలో అందుబాటులో ఉన్న ఫైర్ బ్లోవర్‌తో మంటలను ఆర్పే విదంగా అలర్ట్ గా సిబ్బంది ఉంటారని వివరించారు. అనుమతులు లేకుండా ఇసుక, మొరం తరలిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పలువురు మాట్లాడుతూ ఇండ్ల నుండి బయటకు రావడానికి జంకుతున్నామని గ్రామాల్లో కోతులు విచ్చలవిడిగా పంట పొలాలను, గృహాలను ధ్వంసం చేస్తున్నాయని అన్నారు. కోతుల దాడిలో ఆసుపత్రుల పాలు కావాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనికోసం ఫారెస్ట్ అధికారులు చర్యలు చేపట్టాలని విన్నవించారు. అవగాహన కార్యక్రమం లో డిప్యూటీ రేంజ్ అధికారి తుకారాం రాథోడ్, సెక్షన్ అధికారులు అబ్దుల్ అతిఖ్, రాజేశ్వర్, బగిలి శ్రీకాంత్, భాస్కర్,రేంజ్ పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన సెక్షన్, బీట్ అధికారులు, వివిధ గ్రామాల గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, అగ్నిమాపక సిబ్బంది, ఇతర శాఖల సిబ్బంది, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రేంజ్ అధికారి రవిమోహన్‌భట్

గర్భిణి స్త్రీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలి

- ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి

నవతెలంగాణ-ఆర్మూర్

గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి అన్నారు. మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి అంగన్వాడి కేంద్రం సెంటర్ - 6లో శుక్రవారం సెక్టార్ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్‌లో. పిల్లలందరికీ ప్రతినెలా 10వ తేదీ లోపు బరువు, ఎత్తు తీసి, న్యూట్రిషన్ హెల్త్ ట్రాకింగ్ సిస్టం, పోషణ ట్రాకర్ యాపుల్లో అప్లోడ్ చేయాలని తెలిపారు. వయస్సుకు తగిన ఎత్తు, బరువు లేని పిల్లలకు పర్యవేక్షణతో కూడిన ఫీడింగ్ ఇవ్వాలని అన్నారు. గర్భిణులు, బాలింతలు అంగన్వాడీ సెంటర్‌లో భోజనం చేసే విధంగా చూడాలని తెలిపారు. ఆర్థిక క్రమశిక్షణ, ఆన్లైన్ వర్క్‌పై బ్యాంకు కోఆర్డినేటర్స్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు గోదావరి, జగదాంబ, లక్ష్మీ, తార, పద్మావతి, సంగీత, ఎస్.రజని పాల్గొన్నారు.

ప్రణాళికా బద్ధంగా చదవాలి

- స్టైల్ ద స్కూల్ పాఠశాలలో 15వ వార్షికోత్సవ సంబరాలు
- అలరించిన సీరియల్ నటీమణులు



నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని శ్రవణ్ గార్డెన్ లో స్టైల్ ద స్కూల్ 15వ వార్షికోత్సవ స్టైల్ ఫీస్ట వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈటీవీ రంగుల రాట్నం సీరియల్ లో నటించిన పద్మావతి, దివ్య హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఒక ప్రణాళిక ప్రకారంగా చదవాలన్నారు. తల్లిదండ్రులు విద్యార్థుల పై ఒత్తిడి తెవద్దన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి స్థాయికి రావాలన్నారు. చెడు మార్గంలో పయనించవద్దని తెలిపారు. విద్యార్థులు చేసిన డ్యాన్స్ లు చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రఫీయొద్దీన్ గోహర్, ప్రిన్సిపాల్ షబానా గోహర్, ఉపాధ్యాయులు ప్రసన్న లక్ష్మి, సవిత, సింధూర, శ్రావణి, సిందూజ, రోజా, సరిత, స్వప్న, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కల్లు దుకాణాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

• ఎస్సై ఆంజనేయులు



నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని 18 గ్రామాలలో ఉన్న కల్లు దుకాణాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఎస్సై ఆంజనేయులు కల్లు దుకాణాల యజమానులకు తెలిపారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ చైతన్య రెడ్డి ఆదేశాల మేరకు కల్లు దుకాణం లోపల, బయట సీసీ కెమెరాలను పది రోజులలో ఏర్పాటు చేసి శాంతి భద్రతలకు, పోలీసులకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కల్లు దుకాణాల ఓనర్లు, తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన శాస్త్రంలో ప్రభుత్వ పాఠశాల సెమినార్ ఎంపిక

నవతెలంగాణ-భిక్కనూర్

రాష్ట్ర విద్యా పరిశోధన మండలి హైదరాబాద్ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయుల నుంచి సెమినార్ దరఖాస్తులను ఆహ్వానించారు. భిక్కనూర్ పట్టణ కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు తమ్మల రాజు విజ్ఞాన శాస్త్రంలో విద్యార్థుల ప్రమాణాలు పెంపొందించడానికి ఆచరించవలసిన వినూత్న పద్ధతులపై రూపొందించిన సెమినార్ పేపర్స్ ఎంపికైనట్టు మండల విద్యాధికారి రాజా గంగారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల నోడల్ అధికారి శ్రీనాథ్ తెలిపారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి జ్ఞాన నిర్మాణం చేయాలని, ప్రశ్నించే తత్వాన్ని, సృజనాత్మకతను పెంపొందించాలని దానికి అనుగుణంగా బోధన పద్ధతులు మార్చుకోవాలని రూపొందించిన సెమినార్ ఎంపికవడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, మండల ప్రజలు వర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

సైంటిఫిక్ జ్ఞానం ముఖ్యం

• పాఠశాల్లో ఘనంగా సైన్స్ దినోత్సవం

• ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

విద్యార్థులకు సైంటిఫిక్ జ్ఞానం ముఖ్యమని పలువురు సూచించారు. శుక్రవారం జాతీయ సైన్స్‌డే సందర్భంగా పలు పాఠశాలల్లో విద్యార్థులు ప్రదర్శనలు చేపట్టారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులను అందజేశారు.

సాక్షర స్కూల్లో వైభవంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం..

మద్నూర్ : మండల కేంద్రంలోని సాక్షర స్కూల్‌లో జాతీయ విజ్ఞాన దినోత్సవం వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల విజ్ఞాన ప్రదర్శన చేపట్టారు. నీటిని శుద్ధి చేసే విధానం, సెల్‌ఫోన్ రేడియేషన్ వల్ల కలిగే నష్టాలు, రోబోల విన్యాసాలు, సిగరెట్ తాగటం వలన జరిగే శరీరంలో కలిగే నష్టాలు, పెన్సిల్ ద్వారా విద్యుత్ బల్బు వెలిగించే విధానం గురించి ప్రదర్శనలు విద్యార్థులు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ అందె సందీప్, ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

స్వయం పాలన దినోత్సవం

లింగంపేట్ : మండలంలోని సజ్జనపల్లి పాఠశాలలో శుక్రవారం స్వయం పాలన దినోత్సవాన్ని నిర్వహించారు. జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సజ్జనపల్లి పాఠశాలలో స్వయంపాలన దినోత్సవ కార్యక్రమం నిర్వహించగా.. శెట్పల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వసుధ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్వయంపాలన దినోత్సవాన్ని నిర్వహించడం విద్యార్థుల్లో మేధాశక్తితో పాటు ఉపాధ్యాయుల విధివిధానాలు అర్థమవుతాయన్నారు. నేటి స్వయం పాలన దినోత్సవ కార్యక్రమంలో ఉపాధ్యాయులుగా వ్యవహరించిన 8వ తరగతి విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయన్న, ఉపాధ్యాయులు పర్వయ్య విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



మద్నూర్ : సాక్షర స్కూల్‌లో విద్యార్థుల ప్రదర్శన

మోడల్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన ఎంఈవో..

తాడ్వాయి : మండలంలోని కృష్ణాజివాడి పాఠశాలలో ప్రాజెక్ట్ మోడల్ ఎగ్జిబిషన్‌ను మండల విద్యాశాఖ అధికారి రామస్వామి ప్రారంభించారు. జాతీయ సైన్స్ దినోత్సవంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను మోడల్ ఎగ్జిబిషన్‌ను పరిశీలించి విద్యార్థిని విద్యార్థులు సైన్స్‌పై అవగాహన మరింత పెంచుకోవాలని మునుముందు సైంటిఫిక్ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని రసాయన భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు గిర్మ బోయ్, జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు సుజాత, వాణిశ్రీలు విద్యార్థులకు సూచించారు. అత్యంత ప్రతిభ కనబరచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రవేత్తల అడుగుజాడల్లో నడవాలి..

విద్యార్థినీలు శాస్త్రవేత్తల అడుగుజాడల్లో నడవాలని మాజీ సర్పంచ్ బండారు సంజీవ్ అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశ నుంచి పలు రకాల ప్రాజెక్టులు తయారు చేసుకుని అవగాహన పెంచుకొని శాస్త్రవేత్తలుగా ఎదిగి రాష్ట్ర జాతీయ స్థాయిలో పేరు పొందాలని సూచించారు. పదివేల రూపాయల విలువ గల విస్డం ఆఫ్ ఎక్సలెన్స్ పుస్తకాలను కస్తూర్బా గురుకుల విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాణి, బి.సురేఖ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ..

సదాశివనగర్ : మర్కల్ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాలలోని సైన్స్ విభాగాల పర్యవేక్షణలో విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్‌ను, పోస్టర్ ప్రజంటేషన్ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.సి.శోభారాణి మాట్లాడుతూ.. విద్యార్థులు నిత్య జీవితంతో సైన్స్‌ను అనుసంధానించుకోవాలని, కనీస వసతుల మధ్య ఉన్నత ఆవిష్కరణలను చేసిన నోబెల్ బహుమతి గ్రహీత సివి రామన్ జీవితం అందరికీ ఆదర్శమని తెలిపారు. విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ సిహెచ్ మీనా, డా.శ్రావణి, కల్చరల్ కో ఆర్డినేటర్ పి సింధూర, అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

భిక్కనూర్ : మండలంలోని జంగంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి విద్యార్థులు తయారుచేసిన సైన్స్ పరికరాలను ప్రదర్శించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల మేధాశక్తి పెంపొందించడానికి సైన్స్ ఎగ్జిబిషన్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులున్నారు.



సదాశివనగర్ : మర్కల్ సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో..

బాలుడు అదృశ్యం



నవతెలంగాణ-కామారెడ్డి

పట్టణంలోని అశోక్ నగర్ కాలనీకి చెందిన మహమ్మద్ పర్హాన్ (14) అనే బాలుడు అదృశ్యమైనట్టు తండ్రి మహమ్మద్ మక్సుద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పట్టణ ఎస్‌హెచ్‌ఓ చంద్రశేఖర్‌రెడ్డి వివరాల ప్రకారం.. బాలుడు పట్టణంలోని విద్యానికేతన్ హైస్కూల్‌లో ఎనిమిదవ తరగతి చదువుతున్నాడు. ఫిబ్రవరి 27న సాయంత్రం 7 గంటలకు ఇంట్లో నుంచి బయటకు వెళ్లి.. తిరిగి రాలేదు. దీంతో తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. బాబు ఆచూకీ తెలిసిన వారు 8712686145, 8712666242 నెంబర్‌లకు ఫోన్ చేసి వివరాలు తెలపాలని పట్టణ ఎస్‌హెచ్‌ఓ తెలిపారు.

ఇసుక లారీ పట్టివేత

నవతెలంగాణ-దోమకొండ

పాల్వంచ మర్రి వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై అనిల్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాల్వంచ మర్రి వద్ద ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న లారీని సీజ్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించినట్లు లారీ యజమాని రగట్లపల్లి సత్యం, డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అనిల్ తెలిపారు. ఎవరైనా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

కోర్పోల్ గ్రామంలో కుస్తీ పోటీలు



తలపడుతున్న మల్లయోధులు

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని కోర్పోల్ గ్రామంలో శుక్రవారం కుస్తీ పోటీలు నిర్వహించారు. మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామ సమీపంలోని రాజరాజేశ్వర ఆలయం వద్ద మూడు రోజులపాటు జాతరోత్సవాలను ఆలయ కమిటీ, గ్రామాభివృద్ధి కమిటీ నిర్వాహకులు ఘనంగా చేపట్టారు. ముగింపులో వేడుకల్లో భాగంగా కుస్తీ పోటీలను నిర్వహించారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు కుస్తీ పోటీలు రసవత్తరంగా జరిగాయి. కుస్తీ పోటీలకు వివిధ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున మల్లయోధులు ఆసక్తితో పాల్గొన్నారు. టెంకాయ కుస్తీ నుండి మొదలుకొని మూడు తులాల వెండి కడియం వరకు కుస్తీ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామ అభివృద్ధి కమిటీ కార్యవర్గ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయునికి ఘనంగా వీడ్కోలు

నవతెలంగాణ-పాతంగల్

మండలంలోని మండల ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న ప్రభాకర్ శుక్రవారం ఉద్యోగ విరమణ చేశారు. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు పూలమాల, శాలువాతో ఆయనను ఘనంగా సన్మానించారు.

ఒక్కసారి సందర్శిస్తే.. మళ్లీ రావాలి

నవతెలంగాణ-కామారెడ్డి

కస్టమర్లకు నచ్చే విధంగా సర్వీసులు ఉండాలని, ఒక్కసారి హోటల్‌ను సందర్శిస్తే మళ్ళీ వచ్చే విధంగా ఉండాలని కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కామారెడ్డి పట్టణంలోని న్యూబస్టాండ్ ఏరియాలో గల అమృత గ్రాండ్ హోటల్ పక్కన ది వింటేజ్ కేఫ్ టీ హోటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యక్రమంలో సురేందర్‌రెడ్డి, హోటల్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

మండల సమైక్య నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-సదాశివనగర్

మండల కేంద్రంలో మండల సమైక్య నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. మండల సమైక్య అధ్యక్షులుగా బాలం బాయ్, కార్యదర్శిగా సుజాత, కోశాధికారిగా భూదేవిని నూతనంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రాజిరెడ్డి, సీసీలు గొర్రె రాములు, అబ్బ లింగం, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్పోరేట్ కోరల్లో చేతివృత్తులు

• ప్రభుత్వాలు మారిన దర్జీల బతుకులు మారలేదు

• బిక్కుబిక్కుమంటున్న కార్మికులు



నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

నవతెలంగాణ-వర్ని(రుద్రూర్)

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ కార్పోరేట్ విధానాల వల్ల చేతివృత్తులు నాశనమయ్యాయని.. రెడీమేడ్ రూపంలో దుస్తులు కుట్టే దర్జీలకు పని లేకుండా పోయిందని, టైలర్ వృత్తి మీద ఆధారపడి జీవించే కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, ఆదుకోవాలని టైలర్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రుద్రూర్ మండల కన్వీనర్ మేటువారి నరేష్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అంతర్జాతీయ టైలర్స్ డే దినోత్సవం సందర్భంగా రుద్రూర్ మండలంలోని సులేమాన్ నగర్‌లో టైలర్ వృత్తిని కాపాడాలని నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మేటువారి నరేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వాలు మారినా తమ బతుకులు మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 50 ఏండ్లు దాటిన టైలర్ కార్మికుడికి నెలకు రూ.10వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పూర్తి సబ్సిడీతో కుట్టు మిషన్లు, ఉచిత విద్యుత్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, అహమద్, లతీఫ్, ఫెరోజ్, మహబూబ్, తాహెర్, అల్మాస్, ఆరీఫ్, గోరే బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉషోదయ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-బోధన్



నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

బోధన్ పట్టణంలోని ఉషోదయ మహిళా జూనియర్ కళాశాల, ఉషోదయ జూనియర్ కళాశాల 28వ వార్షికోత్సవ వేడుకలను యాజమాన్యం గురువారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ దేవేందర్‌రెడ్డి హాజరై విద్యార్థులకు సందేశమిచ్చారు. ప్రతి విద్యార్థి ఒక ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని కృషిచేస్తే తప్పక విజయం లభిస్తుందని చెప్పారు. కళాశాల కరస్పాండెంట్ సూర్యప్రకాష్ మాట్లాడుతూ.. విద్యార్థులు గురువుల పట్ల వినయ విధేయతలు కలిగి ఉండాలని ఉపదేశిస్తూ తన చిన్ననాటి గురువును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మిరుమిట్లు గొలిపే విద్యుత్ కాంతులలో విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకొన్నాయి. ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాలల డైరెకర్లు దుష్యంత్, సముద్రాల నరసింహాచారి, రమణి, సునీత, కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

నవతెలంగాణ-లింగంపేట్

మండల సమీపంలోని లింగంపల్లి గ్రామ సమీపంలో గల జ్యోతిరావుపూలే బీసీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వహించినట్టు వైద్యాధికారి డాక్టర్ హిమబిందు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యార్థులకు చర్మవ్యాధులు, జలుబు తదితర చికిత్సలు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మంజుల, వైద్య సిబ్బంది చంద్రకళ, రాజమణి, అంజలి, ఆశావర్కర్లు విద్యార్థులు ఉన్నారు.

పాఠశాలల్లో ఫుడ్ ఫెస్టివల్

నవతెలంగాణ-నసురుల్లాబాద్/మద్నూర్

నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శుక్రవారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. విద్యార్థులు తమ ఇంటి దగ్గర తయారు చేసుకుని వచ్చిన వంటకాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి చందర్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ చందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు సుమారు 40 రకాల వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు చిన్ననాటి నుంచే పిల్లలు వంటలు నేర్చుకోవడం వల్ల వంటకాలపై ఆసక్తి ఏర్పడుతుందన్నారు. ఈ ఫుడ్ ఫెస్టివల్ వలన పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడానికి ఫుడ్ ఫెస్టివల్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షర స్కూల్‌లో ఫుడ్ ఫెస్టివల్

మద్నూర్ : మండల కేంద్రంలోని సాక్షర స్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ అమితంగా ఆకట్టుకుంది. ఆయుర్వేద నుంచి ఆధునాతన వంటలు విద్యార్థులు వండుకుని వచ్చారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యం అందే సందీప్, ఉపాధ్యాయులు నవనీత్, మాధవ్‌రావ్, సాహెబ్ రావ్, అశోక్, అనిల్, సాయినాథ్, విఠల్, సంజయ్, విజయలక్ష్మి సవిత, శ్రద్ధ, జ్యోతి, జనాబాయి, అరుణ, కోమల్, రీనా, శోభ, గంగాసాగర్, విష్ణుప్రియ తదితరులు పాల్గొన్నారు.



నసురుల్లాబాద్ : వంటకాలను ప్రదర్శించిన విద్యార్థులు

సీసీ రోడ్డుకు నో క్యూరింగ్

• నాణ్యతగా ఉండేదెలా..?

నవతెలంగాణ-రామారెడ్డి

ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం సిసి రోడ్ల నిర్మాణం చేపడుతుంది. కానీ సంబంధిత కాంట్రాక్టర్లు సిసి రోడ్లను నిర్మించి.. సీసీ రోడ్డుపై క్యూరింగ్ కోసం చేపట్టవలసిన పనుల చేపట్టకుండానే పేరుకు మాత్రమే నీరు పోస్తున్నారు.

మండలంలోని రెడ్డిపేట గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్‌లో భాగంగా రూ.10 లక్షలు, ఎస్‌డిఎఫ్ రూ.10 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టారు. సీసీ రోడ్ల నాణ్యతగా ఉండేందుకు మట్టితో కట్టలు పోసి పొద్దున, సాయంత్రం క్యూరింగ్ చేపట్టాల్సి ఉంటుంది. కానీ కాంట్రాక్టర్ రోడ్డుపై నీరు నిలవడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండానే నీరు అందిస్తున్నారు. రోడ్డు పూర్తిగా ఎండిపోవడంతో, స్థానికులే ఎవరి ఇంటి ముందు వారు నీరు పోస్తున్నారు. సదరు కాంట్రాక్టర్ వెంటనే స్పందించి క్యూరింగ్ కోసం చర్యలు తీసుకోవాలని.. ఉదయం, సాయంత్రం వేళల్లో నీరు తప్పకుండా అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. దీనిపై పిఆర్ ఏఈ నరేష్ రెడ్డిని వివరణ కోరగా.. క్యూరింగ్ చేయాలని సదర్ కాంట్రాక్టర్‌ను ఆదేశిస్తామని తెలిపారు.



ఇటీవలే నిర్మించిన సీసీ రోడ్డు

ప్రతి ఉద్యోగికి విరమణ సహజం

• మాజీ ఎమ్మెల్యే జనార్ధన్ గౌడ్



నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జనార్ధన్ గౌడ్ అన్నారు. శుక్రవారం తాండూర్, కిచ్చన్నపేట్ సీఈఓగా విధులు నిర్వర్తించిన జైపాల్ రెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడారు. ప్రతి ఉద్యోగికి విరమణ సహజమని అన్నారు. ప్రతి ఉద్యోగి తాను చేస్తున్న పనికి న్యాయం చేసే విధంగా నిర్వర్తిస్తే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని ఆయన అన్నారు. 40 సంవత్సరాలుగా లింగంపేట్, నాగిరెడ్డిపేట్, తాడ్వాయి మండలాలకు సీఈఓగా సేవలందించి నేడు విరమణ పొందుతున్నారని ఆయన పేర్కొన్నారు. సిఈఓగా ప్రజల గుండెల్లో చెదిరిపోని గుర్తుగా జైపాల్ రెడ్డి నిలిచిపోయారని ఆయన అన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రతాపరెడ్డి సొసైటీ చైర్మన్లు ఆర్బిడి గంగారెడ్డి, దుండిగల నరసింహులు, గ్రంథాలయ మాజీ చైర్మన్ సంపత్ గౌడ్, మాజీ చైర్మన్ రామచంద్రారెడ్డి, తాండూర్ సొసైటీ వైస్ చైర్మన్ బాబురావు, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్, సహకార సంఘం జిల్లా అధికారులు పాలకవర్గ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఈఓను సన్మానించిన మాజీ జెడ్పిటిసి..

మండలంలోని తాండూరు సొసైటీలో సీఈఓగా విధులు నిర్వహించిన జైపాల్ రెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా శుక్రవారం మాజీ జెడ్పిటిసి మనోహర్‌రెడ్డి ఆయనకు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. తమ శేష జీవితాన్ని సుఖ సంతోషాలతో గడపాలని పేర్కొన్నారు.

విపత్కర పరిస్థితులను అధిగమించి లక్ష్యాన్ని చేరుకోవాలి

• వ్యవసాయ శాస్త్రవేత్త రాజేశ్వర్ నాయక్

నవతెలంగాణ-రామారెడ్డి

లక్ష్యాన్ని చేధించడంలో ఎటువంటి విపత్కర పరిస్థితిని అధిగమించైనా అనుకున్న లక్ష్యాలను చేరవచ్చునని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ మలావత్ రాజేశ్వర్ నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఉప్పల్వాయి గురుకుల పాఠశాలలో నిర్వహించిన పీఎం శ్రీ పథకంలో భాగంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సైన్స్ మేళా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.శివరాం, వైస్ ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, పీఎం శ్రీ కోఆర్డినేటర్ సంతోష్, ఉపాధ్యాయులు అంకం సంతోష్, శ్రీకాంత్ రెడ్డి, అభిలాష్, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వ్యవసాయ శాస్త్రవేత్త

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి(లింగంపేట్)

మండలంలోని వెల్లుట్ల గ్రామానికి చెందిన సైదులు తండ్రి నర్సింలు అనారోగ్యంతో మృతి చెందడంతో కాంగ్రెస్ నాయకులు వెల్లుట్ల సంతోష్ కుమార్ తదితరులు బాధిత కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు.